



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 206 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 2 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :206 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 2 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur










# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 206 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ బుధవారం 2 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :206 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 2 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు జగన్ నొక్కిన

# అన్ని బటన్లకు సమానం

• బాపట్ల జిల్లాలో చంద్రబాబు పర్యటన • పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ • ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం



పెన్ పవర్ డెస్క్:బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వివరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ.76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని అన్నారు. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందా? లేదా? అనేది తెలుసుకుంటున్నానని అన్నారు. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు... గౌరవంగా పింఛన్లు ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తారీఖునే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు.

"పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవితాశయం. అందుకే మార్గదర్శి బంగారు కుటుంబం పేరుతో కొత్త విధానం తీసుకువస్తున్నాం. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. ఇంటింటికీ సౌర విద్యుత్ వెలుగులు అందాలి. తాగునీరు, డ్రైయినేజీ, వంట గ్యాస్, ఇంటర్నెట్ సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ప్రతి గ్రామం మోడల్ గ్రామం రూపుదిద్దుకోవాలి. ప్రజలే ముందు... ఆ తర్వాతే మిగతా పనులు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలోనే చెప్పాను. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ముందుకెళుతున్నాం" అని వివరించారు.

## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



- కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం
- ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న మంత్రి నాదెండ్ల
- దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్

పెన్ పవర్ డెస్క్:రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు. ఇందులో

వివరాలు 11లో..

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

### నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల



- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేశ్
- మంగళగిరిలో మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
- మన ఇల్లు-మన లోకేశ్ పేరుతో పట్టాల పంపిణీ
- ఏప్రిల్ 3 నుంచి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

వివరాలు 11లో..

## మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- రూ.1200 కోట్లతో సబర్మతి ఆశ్రమం అభివృద్ధి
- సబర్మతి ఆశ్రమం ఆధునీకీకరణను సవాల్ చేసిన తుషార్ గాంధీ
- గుజరాత్ హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు
- భావోద్వేగాలతో కాకుండా వాస్తవ దృష్టితో చూడాలని తుషార్ గాంధీకి సూచన




పెన్ పవర్ డెస్క్:సబర్మతి ఆశ్రమాన్ని ఆధునీకీకరించాలనే గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ ప్రాజెక్టుతో

వివరాలు 11లో..

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం... సీఎం ఆదేశాలతో విచారణ షురూ



- ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందన్న సన్‌రైజర్స్
- అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారంటూ ఆరోపణ
- ఎస్ఆర్‌హెచ్ ఆరోపణల నేపథ్యంలో సీఎం రేవంత్ విచారణకు ఆదేశం
- ఉప్పల్ స్టేడియంలో విచారణకు వెళ్లిన విజిలెన్స్ అధికారులు

వివరాలు 11లో..

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు

- ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా ఉన్నప్పుడు సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ కేసు
- విజిలెన్స్ నివేదిక ఆధారంగా సంజయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం
- సంజయ్ కు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం

వివరాలు 11లో..




## నిడదవోలులో జనసేన వర్సెస్ వైసీపీ... తీవ్ర ఉత్కంఠ!

- నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సహా జనసేనలో చేరిన పలువురు కౌన్సిలర్లు
- ఎక్స్ అఫీషియో సభ్యులుగా పురందేశ్వరి, కందుల దుర్గేశ్, సోము వీర్రాజు
- ఛైర్మన్ పదవి కోసం జనసేన, వైసీపీ మధ్య తీవ్ర పోటీ

వివరాలు 11లో..




## గుజరాత్ లో విషాదం... బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 18 మంది మృతి

- బనస్కాంత జిల్లా దీసాలో ఘటన
- మృతుల్లో మహిళలు, పిల్లలు
- పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైన కర్మాగారం

పెన్ పవర్ డెస్క్:గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలోని దీసాలో ఒక బాణసంచా కర్మాగారంలో నేడు భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. పేలుడు ధాటికి కర్మాగారం

వివరాలు 11లో..



## చంద్రబాబు, నితీశ్ కుమార్‌కు రాజాసింగ్ విజ్ఞప్తి

- వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని రాజాసింగ్ విజ్ఞప్తి
- వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలన్న రాజాసింగ్
- ప్రధాని మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారన్న రాజాసింగ్

పెన్ పవర్ డెస్క్:వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లకు బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలని ఆయన అన్నారు.దేవాలయాలు, రైతులు, పేద ప్రజల భూములను వక్ఫ్ బోర్డు నోటీసు పంపించి కబ్జా చేసిందని ఆరోపించారు.

వివరాలు 11లో..



## ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ టార్చర్ కేసు... సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- విచారణకు హాజరు కావాలంటూ డాక్టర్ పద్మావతికి సుప్రీంకోర్టు ఆదేశం
- హాజరు కాకపోతే మధ్యంతర రక్షణ తొలగిస్తామని హెచ్చరిక
- తదుపరి విచారణ ఈ నెల 15కి వాయిదా




పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కస్టోడి యల్ టార్చర్ కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదే శాలు జారీ చేసింది. తప్పుడు మెడికల్ రిపోర్ట్ ఇచ్చినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ పద్మావతి సీఐడీ విచారణకు హాజరుకా వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. 7, 8 తేదీల్లో ఉదయం 10 గంటలకు విచారణా ధికారి ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించకపోతే మధ్యంతర

వివరాలు 11లో..

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

- ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఈ నెల 15 వరకు రిమాండ్
- ఉత్తర్వులు వెలువరించిన గన్నవరం కోర్టు
- ఇప్పటికే మరో రెండు కేసుల్లో నిందితుడిగా ఉన్న వంశీ



పెన్ పవర్ డెస్క్:గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఏప్రిల్ 15 వరకు రిమాండ్ పొడిగిస్తూ గన్నవరం కోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

వివరాలు 11లో..

## అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు... డాక్టర్ల తీరుపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ అసంతృప్తి

- సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారన్న సత్యకుమార్
- రోగులను మానవతా దృష్టితో చూడాలని హితవు
- రోగులను చిరునవ్వుతో పలకరించాలన్న వైద్య మంత్రి

పెన్ పవర్ డెస్క్:చిన్న జబ్బు వచ్చి ఆసుపత్రికి వెళ్లినా డాక్టర్లు రకరకాల టెస్టులు రాస్తూ టెన్షన్ పెట్టేస్తుంటారు. ఇదే అంశంపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్

వివరాలు 11లో..



## పోలీసు విచారణకు కాకాణి డుమ్మా...



- క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసు
- ఇప్పటికే రెండు సార్లు నోటీసులు పంపిన పోలీసులు
- గురువారం నుంచి అందుబాటులో ఉంటానన్న కాకాణి

పెన్ పవర్ డెస్క్:క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, రవాణా కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈరోజు కూడా పోలీసు విచారణకు డుమ్మా కొట్టారు. విచారణకు హాజరు కావాలంటూ కాకాణికి ఇప్పటి వరకు

వివరాలు 11లో..

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం

- పలు పాఠశాలల్లో ప్రాంతీయ భాషలను బోధిస్తున్నట్లు చెప్పిన యోగి
- ఇతర భాషలు నేర్చుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న యోగి
- స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాష సూత్రంపై వివాదం రాజేస్తున్నారని విమర్శ

వివరాలు 11లో..



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# అమిత్ షా తో సానా సతీష్ బాబు భేటీ



**రాష్ట్ర అభివృద్ధి పై కీలక చర్చ**

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 1 :**రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తో భేటీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర అభివృద్ధి గురించి తీసుకోవలసిన చర్యల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సానా సతీష్ బాబు సూచించిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు.ప్రత్యేకంగా రాజ్యసభలో తెలుగుదేశం పార్టీ పాత్ర గురించి కూలంకషంగా చర్చించారు.రాబోయే రోజుల్లో టీడీపీ రాజ్యసభలో ఎలా వ్యవహరించాలి అనే అంశంపై పెద్దలు అమిత్ షా తో విలువైన చర్చ జరిగింది.ఆయన దిశానిర్దేశం, అనుభవాలు తనకు ఎంతో ప్రేరణగా నిలిచాయని సానా సతీష్ బాబు అన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ కళాకారులను ఆదరించాలి.



**-మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 1:** సమాజంలో కళాకారులను ఆదరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని మాజీ మంత్రి, వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ దేవత నూకాలమ్మ తల్లి జాతరలో నెల రోజులు పాటు కార్యక్రమాలు నిర్వహించిన వివిధ కళాకారులను మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబులు ప్రత్యేకంగా అభినందించడమే కాకుండా, కళాకారులకు దుస్తులు, గొడుగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో అంతరించిపోతున్న సాంప్రదాయ పండగలను ప్రోత్సహిస్తున్న కళాకారులను గుర్తించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. నేటికీ అంతరించిపోతున్న సాంప్రదాయ పండగలను కులాలు,మతాలకు అతీతంగా జరుపుకుని గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి ఉండాలని గిరిబాబు కోరారు.

# ఎమ్మెల్యే సహకారంతో రూ 12 కోట్ల 50 లక్షలతో ఏటు గట్టు రోడ్డు నిర్మాణం



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 01:**సీతానగరం మండలంలోని సీతానగరం నుండి పురుషోత్తపట్నం వరకు ఏటిగట్టు గత పాలన నుండి అద్వానంగా తయారవడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో రోడ్డు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నా, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకు వెళ్లడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిఎమ్మెల్యే సహకారంతో 12 కోట్ల 50 లక్షలు రూపాయలతో మన ఏటిగట్టు రోడ్డు కు సెలక్షన్ చేసినందుకు ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నాయకులు సన్మానిస్తున్న అభినందనలు తెలిపారు, అదేవిధంగా మండలంలో ప్రజలు హర్ష వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు గద్దె వెంకట కృష్ణ (నళిని) సర్పంచ్ సంగన చిన పోశయ్య, ఓబుల్ నేను కృష్ణ చైతన్య, టిడిపి జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు,

# పటిష్టమైన వేసవి కార్యచరణ అమలు చేయాలి

**జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్**




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 1 :**వర్షాలు ప్రారంభమైయ్యేలోపు రానున్న మూడు నెలల్లో జిల్లాలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులను ముమ్మరంగా నిర్వహించాలని, పటిష్టమైన వేసవి కార్యచరణ అమలు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమీషర్ జి.వీరపాండ్యన్ అధికారులను కోరారు.మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, వివిధ శాఖల జిల్లా అధికారులుతో జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించి తాను ప్రెజెంటేషన్ ద్వారా శాఖల సమర్పించిన అంశాలను జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆయనకు వివిరించారు. అనంతరం జిల్లా ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమీక్షా నివేదికలో పొందుపరచిన లక్ష్యాల సాధనకు ఆయా శాఖల అధికారులు అంకితభావంతో కృషిచేసి జిల్లాలను అన్నిటా ముందు నిలపాలని కోరారు.ప్రతీ మూడు నెలలకొకసారి జిల్లా ప్రగతిని ముఖ్యమంత్రి సమీక్షించ నున్నందున, వార్షిక లక్ష్యాన్ని త్రైమాసాల వారిగా లక్ష్యాలుగా విభజించుకుని ప్రణాళికా బద్దంగా వాటిని పూర్తి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వివిధ ఇంజనీరింగ్ శాఖలు చేపట్టిన నిర్మాణ, నిర్వహణ పనులను వానాకాలం మొదలైయ్యే లోపు సాధ్యమైనంత ఎక్కువగా చేపట్టాలన్నారు.అలాగే రానున్న 3 నెలల్లో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులు చేపట్టి, కూలీలకు పనులు, వేతనాలు కల్పించాలని కోరారు. అయితే వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని పనులను ఉదయం 11 గంటలలోపు, మద్యాహ్నం 4 గంటల తరవాత మాత్రమే చేయించాలని సూచించారు.రానున్న వేసవి మాసాల్లో ప్రజలకు త్రాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యతాంశంగా మున్సిపల్ కమీషన్లు,పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చేపట్టాలని,నీటివనరులన్నిటినీ క్లీనింగ్,ఫ్లషింగ్ చేయించాలని,నీటి ఎద్దడి ఎదురైయ్యే ఆవాసాల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అలాగే వేసవి వడగాడ్పుల వల్ల ఎదురైయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్య శాఖ సమాయత్తం కావాలని, వడదెబ్బ బాధితుల వైద్యం కోసం పిహెచ్సిలు, సిహెచ్సిలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులలో 4 నుండి 6 పడకలతో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఎఎన్ఎం వద్ద 500, పిహెచ్సిలలో వెయ్యి, సిహెచ్సిలలో 5 వేలు, జిల్లా ఆసుపత్రిలో 10వేలు ఓఆర్ఎస్ పాకెట్లు సదా అందుబాటులో ఉంచాలని, అన్ని అంబులెన్సులో ఎమర్జెన్సీ రెస్క్యూ మెకానిజం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్దులు, పిల్లలు వడదెబ్బకు గురికుండా జాగ్రత్తలు పాటించేలా సూచించాలని, వడగాడ్పుల వల్ల ఎక్కడా మరణాలు జరుగకుండా చూడాలని కోరారు.దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లని నీరు,మజ్జిగ పంపిణీ చేయాలన్నారు.వేసవి శెలవులలో పిల్లలు కాలువలు, చెరువులు, కుంటలలో ఈతకు వెళ్లి ప్రమాదాలకు లోనుకాకుండా చూడాలని, ఈమేరకు తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. పశువులకు త్రాగునీటి కొరత లేకుండా ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన తొట్టెలలో నీటిని నింపాలన్నారు. పశువులతో పాటు వీధి కుక్కలు, పక్షులకు, వనజీవులకు త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేయాన్నారు. జిల్లాలో మొదలైన రబీ పంటల కోతలను త్వరితగతిన పూర్తి చేసి, వేసవి అపరాల పంటలు, తదుపరి ఖరీఫ్ పంటల సాగు సకాలంలో చేపట్టాలా రైతులకు సూచనలు జారీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.స్కిల్ డవలెప్మెంట్, జాబ్ మేళా కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.జిల్లాకు నిర్ధేశించుకున్న లక్ష్యాల సాధన ప్రగతిని ప్రతి పక్షం రోజులకొకసారి సమీక్షిస్తామని, ఆయా శాఖలు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణలతో లక్ష్యాలను పూర్తి చేసి అన్నిటా జిల్లాను ముందువరసలో నిలపాలని ప్రత్యేక అదికారి వీరపాండ్యన్ అధికారులను కోరారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డిఆర్ఓ జె.వెంకట్రావు, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, డ్వామాపిటీ పి.వెంకటలక్ష్మి, డిఈఓ పి.రమేష్, డిఎంహెచ్ఓ జె.నరశింహనాయక్, వివిధ శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.

# పింఛన్‌ను సద్వినియోగం చేసుకోవాలి





**సామర్లకోట, పెన్ పవర్, ఏప్రిల్ 1:** లబ్ధిదారులు పింఛన్ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్ ఛార్జి అధికారి జి. వీరపాండ్యన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత కింద వృద్ధాప్య, ఒంటరి మహిళల, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మానసిక దివ్యాంగులు, తదితరులకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం మంగళవారం సామర్లకోట మండలం, మాధవపట్నంలోని జమునకాలనీలో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో ఆయన జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్ల లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల సొమ్ము సక్రమంగా అందుతుందా.., ఏ సమయానికి పింఛన్లు ఇస్తున్నారు, పింఛన్లు మీ గృహం వద్దనే ఇస్తున్నారా, పింఛన్ల పంపిణీ చేసే సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా..? అంటూ లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక తోలుబొమ్మ కళాకారులతో మాట్లాడారు. అనంతరం జమునా నగర్ లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.70 లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జ్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం వీర పాండ్యన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేసేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సామాజిక భద్రత కింద రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాలో సక్రమంగా చేపట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ తీరుపై లబ్ధిదారులకు ఈ నెల నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ పంపించడం జరుగుతుందని, ఈ కాల్స్ ద్వారా పింఛను తీసుకోవడంలో ఎదురైన ఇబ్బందులను నేరుగా తెలపవచ్చుని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పశువులకు అవసరమైన తాగునీరు అందుబాటులో ఉంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 350 నీటి తొట్లు మంజూరు చేయడం జరిగిందని, అలాగే సుమారుగా 2వేల పశువుల షెడ్లు ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించినట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీలో సచివాలయం సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఎంహెచ్ఓ డాక్టర్ జె. నరసింహనాయక్, ఏపీడి వసంత మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**-ఆఖరి రోజు పరీక్షకు 11మంది విద్యార్థులు గైర్హాజరు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 1:** మండలంలో 7 పరీక్షా కేంద్రల్లో నిర్వహించిన 10వ తరగతి పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఎంఈఓలు, టి జోసెఫ్,మక్కా చిన్నారావులు మార్చి 17 నుండి ఏప్రియల్ 1 వరకు మండలంలో నిర్వహించిన ఏడు పరీక్షా కేంద్రాల్లోను 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు. ఆఖరి రోజు పరీక్షకు 944 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 933 మంది విద్యార్థులు హాజరయ్యారని, 11 మంది విద్యార్థులు మాత్రమే ఆఖరి పరీక్షకు గైర్హాజరయ్యారని ఎంఈఓలు టి జోసెఫ్, మక్కా చిన్నారావులు వెల్లడించారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.

# ముద్దాయి రిమాండ్

**కుక్కునూరు,పెన్ పవర్,ఏప్రిల్ 1 :**కుక్కునూరు హాస్పిటల్ లో ఫార్మసిస్ట్ గా పని చేస్తున్న కొమరం ముత్యాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుక్కునూరు పోలీస్ స్టేషన్ లో అత్యాచార కేసు నమోదు చేయబడిందని, సదరు కేసులో ముద్దాయి అయినా గొడ్ల అజిత్ కుమార్ ను మంగళవారం కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అరెస్టు చేసి కోర్ట్ నందు ప్రవేశపెట్టగా,కోర్టు వారు ముద్దాయికి 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ విధించినారని కుక్కునూరు సిఐ రమేష్ బాబు తెలిపారు.

# దేశీయ నౌకారంగం అభివృద్ధికి కోస్టల్ షిప్పింగ్ బిల్లు దోహదం

**కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 1:** దేశీయ నౌక రంగం అభివృద్ధితో పాటు మారి టైం రంగంలో ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కోస్టల్ షిప్పింగ్ బిల్లు దోహదం చేస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న కోస్టల్ షిప్పింగ్ బిల్లు - 2024 పై మంగళవారం లోక్ సభ లో జరిగిన చర్చలో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. భారతదేశం 7, 500 సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్నప్పటికీ సరుకు రవాణా కేవలం 7 శాతం మాత్రమేనన్నారు. ఈ బిల్లు ద్వారా తీర ప్రాంతంలో సరుకు రవాణా సులభతరం అవుతుందని తద్వారా రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు దేశీయ నౌకారంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదం చేస్తున్నారు. కోస్టల్ షిప్పింగ్ బిల్లులో తీర ప్రాంతంలో చమురు అన్వేషణ మరియు పరిశోధనలను చేర్చడం అభినందనీయమని, తద్వారా దేశంలో చమురు అన్వేషణలకు మరింత ఊతం లభిస్తుందన్నారు, అలాగే షిప్పింగ్ బిల్లు ద్వారా దేశంలో నౌకల నిర్మాణ రంగానికి ప్రోత్సాహం లభించి, విదేశీ నౌకలపై ఆధారపడడం తగ్గించడంతోపాటు పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాలతో పాటు భారతీయ యజమాన్యంలోని నౌకలకు లైసెన్సింగ్ అడ్డంకులు తొలగిపోతాయన్నారు. అలాగే డీప్ వాటర్ పోర్ట్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందుతున్న కాకినాడ నేడు షిప్ బిల్డింగ్ మరియు మారిటైం హబ్ గా మారుతుందన్నారు, దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కాకినాడ లో నౌకల నిర్మాణరంగం అభివృద్ధి చేసేందుకు పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, కోస్టల్ బిల్లు ద్వారా తీర ప్రాంతంలో సరుకు రవాణా మెరుగవ్వడంతో పాటు, నౌకల నిర్మాణరంగం అభివృద్ధి చెందుతుందని తక్షణం కోస్టల్ షిప్పింగ్ బిల్లు-2024 ను ఆమోదించాలని ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.



# రంచనుగా ఉదయం 6 గంటల కే పెన్షన్ ఇచ్చే కూటమి ప్రభుత్వం.





● లొల్ల గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు.

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 1:**ఆంధ్ర రాష్ట్రంలో వృద్ధు,వితంతువులకు ప్రతి నెలా ఒకటవ తేదీన ఆరంభించాలని వుండగా గత జగన్ ప్రభుత్వం సాకులతో వాయిదాలు వేసిన దాఖలాలు ఉన్నాయని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాకులు కాకుండా రంచనుగా పెన్షన్లు ఇస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆత్రేయపురం లొల్ల గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలా సాకులు చెప్పడం లేదని ఒకటవ తేదీన సెలవు రోజు వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే ఈ నెలకు బ్యాంకులకు వరుసగా సెలవులు రావడంతో ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీ కి అడ్డు లేకుండా 29 వ తేదీనే పెన్షన్ల సొమ్మును ఆయా అధికారులకు అందించారని గుర్తుచేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని చెప్పారు.తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసమే పనిచేస్తోందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాయల జగన్నాధం, లొల్ల రామం,కల్లూరి పుత్ర సాయిరాం, మెడిద సత్తిపండు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకులు





● లొల్ల లాకులు ఆధునీకీకరణకు అందరూ కృషి చేయాలి.
● నియోజకవర్గ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు,డీసీ చైర్మన్ గుబ్బల,వైస్ చైర్మన్ కరుటూరి,

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 1:**సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.మంగళ వారం ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు.సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని,మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని అలాగే రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు.అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఏకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని అన్నారు. ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్ లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్,వైస్ చైర్మెన్ కరుటూరి నరసింహారావు,ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ నీటి సంఘాలు ఏర్పాటు చేసిన తర్వాత రైతులకు 2000 ఎకరాలకు పైగా పంట సాగు జరిగిందని పంట కాలవ పూడికలు కూడా తీస్తే మరింత మెరుగ్గా పంటకు మీరు చేరుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్) ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న నీటి సంఘ చైర్మెన్ లను సభ్యులను ఎమ్మెల్యే బండారు , జనసేన ఇన్చార్జ్ శ్రీనివాస్ సన్మానించారు .





# వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

● ప్రారంభించిన సి హెచ్ సి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య, వర్కింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు వెలుగుల నాని, బొల్లు చిన్నోడు





**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 01 :** గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తి తీర్చేందుకు వివేకానంద సేవా సమితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్, వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ సౌమ్య మైఖేల్, వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని, వైస్ చైర్మన్ బొల్లు చిన్నోడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మైఖేల్ మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజు రోజుకి పెరుగుతున్నందు వలన ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ రాజా పిలుపు మేరకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని గర్భిణీ స్త్రీలు, రోగులు ఉపయోగించుకోవాలని కోరారు. వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం చలివేంద్రం ద్వారా మజ్జిగ అందించడంతో పాటు ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శి వర్మ సహకారంతో త్రాగునీరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు దాతల సహకారంతో పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కటారి దుర్గా మల్లేశ్వర సాగర్, బొల్లు మనోజ్ బాబు, వివేకానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలు పాటించాలి

**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 1:**ఆటోలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలని శ్రీ జగదాంబ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ దేవుడు శ్రీను సూచించారు. మంగళవారం జీలుగుమిల్లిలో ఆటో యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకి చొక్కా తప్పకుండా వేసుకోవాలని అన్నారు. పోలీసు సిబ్బందికి ఆటో యూనియన్ సహకరించేలా ఉండాలని అన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రహదారి నియమ నిబంధనలు పాటించి ట్రాఫిక్కు కి అంతరాయం లేకుండా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కేసు బోయిన సత్యనారాయణ, ట్రెజరర్ దాసరి ఏసుబాబు, కార్యదర్శి రాజేష్, సభ్యులు పుల్లారావు, మేకల శ్రీను, రామారావు, సత్తిబాబు, గంటా వెంకటేశ్వరరావు తో పాటు సుమారు 60 మంది సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలి



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 1:** జగ్గంపేట మండలంలోని వివిధ స్కూల్స్ కు సంబంధించిన ఆటోలు, టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులందరితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్రైవర్ల యొక్క లైసెన్సులు వాహనాల రికార్డులు పోలీసులు పరిశీలించారు. సందర్భంగా జగ్గంపేట సీఐ వైఆర్ కే శ్రీనివాస్, ఎస్సై టి.రఘునాధరావు రోడ్డు ప్రమాదాల నివారణ పై వారికి అవగాహన కల్పించారు. సేఫ్టీ సెక్యూరిటీ పాటిస్తూ వాహనాలు నడపాలని, విద్యార్థులను జాగ్రత్తగా ఇంటికి స్కూల్ కి చేర్చాలన్నారు. దీనిపై డ్రైవర్లు స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ లో నిర్లక్ష్యం వహించమని హామీ ఇచ్చారు. అనంతరం సీఐ, ఎస్ఐను యూనియన్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ పైల రాజు, సెక్రటరీ రమణ, జాయింట్ సెక్రటరీ దాసరి, వైస్ ప్రెసిడెంట్ పాతంశెట్టి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో సమ్మర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 1:** జగ్గంపేటలో మే నెలలో నిర్వహించే సమ్మర్ ప్రీమియర్ లీగ్(ఎస్.పి.ఎల్) క్రికెట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర నిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై టి.రఘునాధరావు హాజరై పోస్టర్ ను ఆవిష్కరించారు. మే నెలలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 10వ తేదీ లోపు 8331965038 నెంబర్ కి ఫోన్ చేసి క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పోటీలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.25వేలు, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.15వేలు నగుదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మర్ ప్రీమియర్ లీగ్ కమిటీ సభ్యులు పెండ్యాల గౌతం, గద్దె కిషోర్, శ్రీమన్నారాయణ, రాజు, పీలా మణికంఠ, చిన్ని, అయ్యప్ప, కార్తీ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయములో జాబ్ మేళా

**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** వై. రామవరం ఎంపీడీవో కార్యాలయం నందు ఈనెల మూడో తేదీన ఉన్నతి కార్యక్రమంలో భాగంగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రవి కిషోర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థుల కుటుంబం ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉండాలన్నారు. 11 రకాల ఉద్యోగాలకు ఎంపిక జరుగుతుందని, పదవ తరగతి నుండి డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులు అని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వైజాగ్ నందు శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని, శిక్షణ కాలములో ఉచిత భోజనం,వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత ఉన్న అభ్యర్థులు అందరూ ఈ నెల మూడో తేదీన ఎంపీడీవో కార్యాలయంలో సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు



**వై.రామవరం,పెన్ పవర్,ఏప్రిల్ 1:** గత నెలలో ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం రోజున ప్రశాంతంగా ముగిశాయని ఎం ఈ ఓ 2 వెంకటరమణ తెలిపారు.

గత నెలలో ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ ఒకటి తో ముగిసాయి అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయన్నారు. మంగళవారం పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఏప్రిల్ 1** :పోలవరం నియోజకవర్గంలో 21 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 20 లక్షల 57 వేల 5 66 రూపాయలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే చిరి బాలరాజు తెలిపారు. మంగళవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులు కు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ఈ నిధులు మంజూరు అయ్యాయని అన్నారు .లబ్ధిదారులు ఎమ్మెల్యే సిరి బాలరాజు కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ,ఆరు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి 1,11,600 రూపాయలు విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 1:**కోనసీమ తిరుమల క్షేత్రం వాడపల్లి వెంకన్న ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాది గా భక్తులు తరలివస్తున్నారు.మంగళ వారం, ఆలయ సన్నిధిలో మేలుకొలుపు సేవ,ఐశ్వర్య లక్ష్మిహోమం, సుప్రభాత సేవ, అలంకరణోత్సవం,అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి వసంతం మండపంలో వెంకన్న అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణ మహోత్సవం లో అచ్చులు సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమలాపురం డవలపర్స్ వారు స్వామినాయుడు, శిరీష దంపతులు వారు కుటుంబ సభ్యులు వెంకన్న సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి 1,11,600 రూపాయలు విరాళం అందించారు.ఆలయవేద పండితులు వేదఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి వెంకటేశ్వరరావు, స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

## వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురికి పురస్కారాలు అందించిన చాగంటి



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 1 :**ద%శీ%టు కళాక్షేత్రం, కాకినాడలో భరద్వాజ సేవా సంఘం, కాకినాడ వారు ఉగాది పర్వదినం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురికి ముఖ్య అతిథి, ప్రభుత్వ సలహాదారు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు.సోషల్ వర్కర్ ఇంద్రగంటి సూర్య వరాహ నాగేశ్వరి, కాకినాడ స్మార్ట్ సిటీ టెక్నికల్ కో ఆర్డినేటర్ కందాళ లక్ష్మీ నరసంహ అరుణ్ పురస్కారాలు అందుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించడం తో పాటు, మరింత బాధ్యత పెంచేదిగా ఉందన్నారు. వీరిని ఇంద్రగంటి భీమశంకరం స్వగృహంలో కాకినాడ లయన్స్ క్లబ్ స్టార్స్ తరపున వడ్డాది మూర్తి, వడ్డాది నాగిని, ఇంద్రగంటి శ్రీనివాస్ తదితరులు అభినందించి, ఘనంగా సత్కరించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 1 :**ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 37 ,10 వ డివిజన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని పింఛనిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన ఉదయమే అధికారులు వచ్చి లబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం జరుగుతుందని, పేదవాడి ఆర్థిక అభివృద్ధికి ఆనాడు అన్న ఎన్టీఆర్ పెన్షన్ పథకం ప్రవేశపెట్టగా నేడు చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఫించన్ దారులకు ఇచ్చిన మాట ప్రకారం 4 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, కాకినాడ నగరంలో 29,396 లబ్ధిదారులకు 12 కోట్ల 74 లక్షల రూపాయల అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లాడి గంగాధరం,మూగు రాజు,ఎరిపిల్లి రాము,చోడిపిల్లి సతీష్,మోసా పేతురు,ఎరిపిల్లి అబ్బాయి,కొండ్రు తాతారావు,ఎల్లయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో వెయిటింగ్ హాల్ ప్రారంభించిన కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 1:**కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు వారు తాలూకా బంధువుల సౌకర్యార్థం కాకినాడ కష్ట మ్స్ శాఖ నిధులతో స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా 10 లక్షల రూపాయల వ్యయంతో పునరుద్ధరించబడి, విస్తరించిన వేచి ఉండే హాలును విజయవాడ కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి మంగళవారం ప్రారంభించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని సుభోజన పథకం పక్కన ఉన్న ఈ హాలు 2024- 25 సంవత్సరంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో ఈ హాలు పునరుద్ధరణ, పొడిగింపును కాకినాడ కష్టమ్స్ చేపట్టింది. వీటితోపాటు ఆసుపత్రిలో మరుగుదొడ్లకు అవసరమైన 50 తలుపులు కూడా అందించారు.

ఈ సందర్భంగా కస్టమ్స్ కమీషనర్ సాధు నరసింహరెడ్డి ప్రజా ప్రయోజనం నిమిత్తం సేవా కార్యక్రమాలు చేయడం పట్ల తన కస్టమ్స్ సిబ్బందిని కమిషనర్ నరసింహారెడ్డి అభినందించారు.మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని అన్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంటెంట్ ఎస్ లావణ్య కుమారి మాట్లాడుతూ భోజనశాల ఆధునీకరించడంలో కాకుండా వేచి ఉండు ప్రదేశానికి అవసరమైన సహాయాన్ని కష్టమ్స్ శాఖ అందించడం ఆనందంగా ఉందన్నారు. ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఇటువంటి సేవలు చేస్తే పేదలకు ఎంతో మేలు జరుగుతుందని లావణ్య కుమారి చెప్పారు. ఈ కార్యక్రమంలో



కస్టమ్స్ అదనపు కమిషనర్ వై రామకృష్ణ రాజు యాదవ్, అసిస్టెంట్ కమిషనర్ బి మహేష్ బాబు, సిపిడి సూపరింటెండెంట్ వి రంగారావు, ప్రివెన్టీవ్ సూపరింటెండెంట్ కే రమేష్, ఆసుపత్రి అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ ఎంపీఆర్ విఠల్, హెచ్వోడి శ్రీనివాస్ వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, ఆసుపత్రి, కస్టమ్స్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి: చిలుకూరి రాంకుమార్.



**ఏలేశ్వరం , పెన్ పవర్, ఏప్రిల్ 1:** ప్రతిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు కార్యకర్తలు సమాయత్తం కావాలని కాకినాడ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక షిరిడి నగర్ లో బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ ఆరవ తేదీ న నిర్వహించేందుకు కేంద్రంలో నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని అన్నారు.కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకటరావు మాట్లాడుతూ సంస్థ గత ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు పైల సుభాష్ చంద్రబోస్, బిజెపి కౌన్సిల్ మెంబర్ కర్రి ధర్మరాజు,ప్రతిపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు వెలుగుల హరే రామ్,ఏలేశ్వరం టౌన్ అధ్యక్షుడు పైల అయ్యప్ప,రూరల్ అధ్యక్షులు నీలి సురేష్, రూరల్ యువ మోర్చా పూర్వపు అధ్యక్షులు కూరాకుల రాజా,ముల్ల మాధవ్,ఆలేటి నాగేశ్వరరావు,గొడుగు నల్లబ్బాయి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్ చైర్మన్ డి శ్రీనివాసరావు కు సన్మానం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రైవేట్ సింగిల్ మేనేజ్మెంట్ పాఠశాలల్లో పర్యవేక్షణ కమిటీలో డి శ్రీనివాసరావు నియామకం కావడం పట్ల స్థానిక ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఆయనను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రైవేటు విద్యాసంస్థల్లో 25% సీట్లు కేటాయింపు పర్యవేక్షణకై , కేటాయించిన సీట్లకు ఇచ్చే ఫీజును నిర్ణయించుటకై ఏర్పరిచిన కమిటీలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు తో పాటుగా యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఫెడరేషన్ చైర్మన్ గా ఉన్న ఏలేశ్వరం ప్రైవేట్ స్కూల్స్ మండల్ అసోసియేషన్ కి చెందిన డి. శ్రీనివాసరావు అను నన్ను ఒక కమిటీ మెంబర్ గా తీసుకోవడం జరిగింది అన్నారు. మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర రాంబాబు, ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ లు మాట్లాడుతూ సెల్ఫ్ సస్టైనింగ్ సింగిల్ మేనేజ్మెంట్ స్కూల్స్ యొక్క వాణిని బలంగా వినిపించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. సన్మాన గ్రహీత



శ్రీనివాసరావు మాట్లాడుతూ యూ పీ ఈ ఐ ఎఫ్ చైర్మన్ బాధ్యతను కల్పించిన యూ పీ ఈ ఐ ఎఫ్ ఫౌండర్ మతకుమల్లి విజయ్ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రైవేటు విద్యాసంస్థల యొక్క సాధకబాధకాలను కమిటీ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పైల రాణా ప్రతాప్, లంక లక్ష్మణ్ కుమార్, చలంచర్ల రత్నాజీ, శ్రీనివాస్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 2025 -26 ఆర్థిక సంవత్సరానికిగాను ఉపాధి పనులు ప్రారంభం



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 01 :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను మంగళవారం ఉపాధి హామీ పనులు ప్రారంభమైనట్లు ఏపీవో ఎస్ అప్పలరాజు తెలిపారు. 2024-25 సంవత్సరంలో మండలంలో 5,81,865 పని దినాలు లక్ష్యంగా 1425 కుటుంబాలకు వంద రోజులు పని దినాలు కల్పించినట్లు ఏపీవో తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 5 లక్షల 30 వేల పని దినాలు లక్ష్యంగా నిర్ణయించినట్లు, లక్ష్యం మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పంచ ప్రాధాన్యాలలో భాగంగా నీటి తొట్టెల నిర్మాణం ,రైత్వారీ కుంటలు నిర్మించడం పంట కాలువల పూడికతీత సాగునీటి చెరువుల పూడికతీత వంటి పనులు చేయడం జరుగుతుందని ఏపీవో అప్పలరాజు అన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో దినసరి వేతనం 300 నుండి 307 రూపాయలకు పెంచడం జరిగిందని దానికి అనుగుణంగా ప్రతి వేతన దారుడు కొలతల మేరకు పనిచేసి కనీసం 290 నుండి 300 రూపాయల వరకు పొందే విధంగా పనిచేయాలని సూచించారు. మండలంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 210 రైత్వారీ కుంటల పనులను ఏప్రిల్ లో 70 మే నెలలో 70 జూన్ నెలలో 70 పూర్తి చేయాలని ప్రాజెక్టు మేనేజర్ ఆదేశించినట్లు ఏపీవో అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడీఓ ఏ గోవిందు,ఆయా పంచాయతీల కార్యదర్శులు, నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి మేట్లు, వేతనదారులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**వేలేరుపాడు,పెన్ పవర్,ఏప్రిల్ 1 :**మండలంలో కోయ మధారం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సానుభూతి పరుడు కొర్స మంగారాజు గత కొద్ది రోజుల క్రితం పేరాలసిస్ తో బాధ పడుతూ హాస్పిటల్లో వైద్యం చేయించుకోవడం జరిగింది.అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.50737 లను పోలవరం క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చెక్కును అందజేశారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, కుటుంబంలో ఒకరూ అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం ఇబ్బందులు పడుతుందని వారికి కొంత ఆర్థిక సహాయం క్రింద కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 21 మంది లబ్ధిదారులకు,రూ. 2057577 ల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరిగింది అని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లబ్ధిదారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, జనసేన సోషల్ మీడియా ఇన్చార్జి క్రాంతి కుమార్, మంగరాజు కుటుంబ సభ్యులు కొర్సా బాబు,సున్నం రవి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



**టీ నర్సాపురం,పెన్ పవర్,ఏప్రిల్01:**టి.నరసాపురం మండలంలో మంగళవారం జరిగిన పదవ తరగతి సాంఘిక శాస్త్ర పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో ఏవిధమైన అవాంచనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించారు.

పదో తరగతి పరీక్షలు జరిగిన విధానము బట్టి ఎంఈఓ రామ్మూర్తి మాట్లాడుతూ టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మొత్తం 178, హాజరైన వారు 173 మంది, హాజరు కాని వారు 5 గురు, , జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బొర్రంపాలెంలో మొత్తం-223, హాజరు కాని వారు 12, హాజరైన వారు 211 మరియు ఏపీ ఆర్ఎస్ అప్పలరాజుగుడెంలో 75, హాజరైన వారు 75, మండలంలో పదవ తరగతి పరీక్షలకు హాజరు కావలసినవారు మొత్తం-476 మంది ఉండగా, దీనిలో 17 మంది గైర్హాజరయ్యారని, 459 మంది పదో తరగతి పరీక్షలకు హాజరైనట్లు( 96.42శాతం ) ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి తమ వంతు కృషిచేసిన సిఎస్ లు,డివోలు,ఇన్విజిలెటర్స్,పోలీసు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ వారందరికీ మండల విద్యాశాఖ తరుపున ప్రేత్యేక అభినందనలు తెలిపారు.

## నిండా నిర్లక్ష్యం.. అభివృద్ధికి దూరం



**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 1 :** ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామంలో పలు కాలనీలలో మౌలిక వసతుల కల్పన జరుగక గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. వైకాపా ప్రభుత్వ హయాంలో మాలిక వసతులు కల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ తీసుకోకపోవడంతో ప్రగతి కొంటుపడింది. తెదేపా ప్రభుత్వ హయాంలో రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు గ్రామంలోని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చింది ప్రాధాన్యత నిచ్చింది. గ్రామంలో చెత్త నుండి సంపద సృష్టించేందుకు సంపద కేంద్రంతో పాటు, సిసి రోడ్లు, తాగునీటి సమస్య లేకుండా పైపులైన్లను నిర్మించారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా టిడిపి మాజీ సర్పంచ్ సర్పంచ్ దాసరి నాగమల్లేశ్వరి, ప్రస్తుత ఉపసర్పంచ్ దాసరి నరసింహారావు(బుజ్జి బాబు) గ్రామంలోని ప్రధాన రహదారి కి ఇరువైపులా చెట్లను నాటి గ్రామంలో పచ్చదనాన్ని విస్తరించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామ అభివృద్ధిని పట్టించుకోకపోగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఉన్నతాధికారుల దర్యాప్తు నివేదికలు తేల్చాయి. గ్రామంలో పలు కాలనీలలో డ్రైనేజీల ఏర్పాటు కాలనీల నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువల్లో గురువు స్తంభించి దోమల వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు పారిశుద్ధ్య నిర్వహణకు, కార్మికులకు జీతాలు చెల్లిస్తున్నామని చెబుతున్నా పారిశుద్ధ్య కార్మికుల జాడలేదని, గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తాచెదారాలు దర్శనమిస్తున్నాయని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరు కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ధర్నా





- ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా సమస్యలు తీసుకెళ్లి పరిష్కారం చేస్తాం
- సిపిఎం పార్టీ నాయకులు సీతారాం మాల్యాద్రి

**అల్లవరం, పెన్ పవర్,ఏప్రిల్ 01:**పచ్చని కోనసీమలో తాగునీటి సమస్య దురదృష్టకరమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారామ్, ఆంధ్ర మాల్యాద్రి లు అన్నారు. మంగళవారం డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సి.పి.ఎం పార్టీ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధితులతో కలసి ధర్నా చేపట్టారు.గత మార్చి 25 నుండి 28 వరకూ ప్రజా చైతన్య యాత్ర పేరుతో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు సైకిల్ యాత్ర నిర్వహించారని తెలిపారు.ఈ సందర్భంగా అమలాపురం పట్టణం, అమలాపురం రూరల్ మండలం, ఉప్పలగుప్తం, అల్లవరం, ముమ్మిడివరం మండలాల్లో ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారని వారు తెలిపారు. ఈ సైకిల్ యాత్రలో జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఈ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమస్యలు వివరించి పరిష్కారం దిశగా కృషి చేస్తామని వారు తెలిపారు.జిల్లాలో భూస్వాములు ఆక్రమణలో ఉన్న లక్షలాది కొబ్బరి చెట్లు పేదలకు పంచాలని పేదలందరికీ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని జగనన్న కాలనీలు లే-అవుట్లు మెరక చేయాలని,టిడ్కో ఇళ్ళు రుణాలు బలవంతపు వసూళ్ళు ఆపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు. అలాగే వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు 200 రోజులు చెప్పాలనీ రూ.600/- వేతనం ఇవ్వాలని మత్స్యకార గ్రామాల సమస్యలు పరిష్కరించాలి, అని అన్నారు.అమలాపురం పట్టణం ట్రాఫిక్ ను నియంత్రించాలని అదనంగా ఎర్రవంతెన, ఈదరపల్లి ,నల్ల వంతెనల వద్ద బ్రిడ్జిల నిర్మాణం చేయాలని డిమాండ్ చేసారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ ఎన్ బలరాం కె కృష్ణవేణి జిల్లా నాయకులు పితల రామచంద్రరావు శ్రీరామ్మూర్తి భాస్కరరావు పి శివ బీర వెంట్రావు మరియు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తం కావాలి-డాక్టర్ సౌజన్య



**కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్ 1:**వ్యాధులపట్ల ప్రజలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గొల్లపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎన్.సౌజన్య అన్నారు.గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కరప సబ్ యూనిట్ అధికారి నాగబాబు ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధి నిర్మూలనపై స్థానికులకు వైద్యసిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రోగులకు ఫైలేరియా కిట్‌లను పంపిణీ చేశారు.ఈసందర్బంగా పీహెచ్‌సీ వైద్యాధికారి మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి లక్షణాలు వివరించారు.వ్యాధి నివారణకు తగు జాగ్రతలు సూచించారు. పరిసరాల పరిశుభ్రత,ఇంటి ఆవరణాలలో నీటి కుంటలలో నీటిని పూర్తిగా తొలగించాలని సూచించారు. ఆహార నియమాలతో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో పీహెచ్ సీ వైకుంఠరావు, సామియేలు, నరాల రాజారావు,ఏఎన్ఎంలు,ఆశా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 1:**మండపేట పట్టణం, సంఘం కాలనీ-2 లో మంగళవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఫించన్లు పంపిణీ కార్యాక్రమంలో పాల్గొని అర్హులైన వార్కి ఫించన్లు పంపిణీ చేశారు. పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అన ఈ సంధర్భంగా లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు తమకు సక్రమంగానే అందుతున్నాయని పింఛన్ పెంచడం వల్ల తమకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే అత్యధికంగా పెన్షన్ పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పింఛన్ లబ్దిదారులకు ఒకటో తేదీన వారి ఇళ్ళకు వెళ్లి ఫించను ఇవ్వటం జరుగుతోందన్నారు. అదేవిధంగా వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, గుత్తుల సత్తిబాబు, వేమగిరి మోసె, కోనె రమేష్, తదితర్లు ఉన్నారు.

# ఏరు దాటి తెప్ప తగలేసే నైజం.



**మద్యం షాప్ ఏర్పాట్లు పై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండిపాటు.**
**మీకు పదిహేను,మీకు పద్దెనిమిది ఎక్కడా.**
**హామీలు అమలు లో చంద్రబాబు వైఫల్యం.**

**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 1:**ఏరు దాటాక తెప్ప తగలేసే నైజం కూటమి ప్రభుత్వందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ధ్వజమెత్తారు. మండపేట సప్తగిరి థియేటర్ ఎదుట కొత్తగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణం పై ఆయన మండిపడ్డారు. గత 13 రోజులుగా దీక్షలు చేస్తున్న మహిళలకు తన మద్దతు తెలిపారు.దీక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఎన్నికల ముందు మీకు పదిహేను వేలు, నీకు పద్దెనిమిది వేలు అంటూ ఆచరణ కానీ హామీలు యిచ్చి ఇపుడు మోసం చేశారని ఎద్దేవ చేసారు. పాఠశాలలు, దేవాలయాలు వున్న ప్రధాన బైపాస్ రహదారి లో మద్యం షాప్ ఏర్పాటు దారుణమన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధి తలుచుకుంటే రెండు నిమిషాల్లో సమస్య పరిష్కారం అయి ఉండదన్నారు. కాగా మద్యం సిండికేట్ లో వాటా ల వల్ల ఏమి చేయడం లేదని ఆరోపించారు. 28,29,30 వార్డుల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ఎండలో పడి మహిళలు చిన్నారులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని పేర్కొన్నారు. గతం లో జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి గా వున్నప్పుడు వూరు కు దూరంగా మద్యం దుకాణలు వుండేవన్నారు. ఇప్పుడు వీధి వీధుల్లో మద్యం షాప్ లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. 24 గంటలు మద్యం షాప్ లు తెరిచే ఉంటున్నాయని పైగా సంచుల్లో మద్యం సీసాలు వుంచుకొని డోర్ డెలివరీ చేస్తున్న దౌర్భాగ్య పరిస్థితి వుందన్నారు. మండపేట పురపాలక సంఘం 2019 లో మద్యం షాపులు టౌన్ లో ఏర్పాటు చేయకూడదని తీర్మానం చేసిందని దానికి సంబందించిన కాపీ చూపించారు. గత నెల27 న జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం లో కూడా షాపులు టౌన్ లో ఏర్పాటు చేయకూడదని తీర్మానం చేసినట్లు చెప్పారు. మున్సిపల్ కార్యాలయం కు కూత వేటు దూరం లో మద్యం షాప్ ఏర్పాటు చేశారని విమర్శించారు. బురుగుంట వైఎస్ ఆర్ పార్క్ వద్ద ఏర్పాటు చేశారని చెప్పారు.ఇవన్నీ దురం గా తరలించాలని డిమాండ్ చేశారు. సప్తగిరి మద్యం దుకాణం వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎక్సైజ్ కమిషనర్, డిసి కి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కలెక్టర్ ను తాను స్వయం గా కలిసి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. మద్యం షాపు కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న మహిళలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడ మద్యం షాపు ఆరంభిస్తే తనే స్వయంగా ఇక్కడి కి వచ్చి దీక్ష చేపడతానని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు మెండు మురళీ, మరిశెట్టి సత్యనారాయణ, షేక్ ఆలీ ఖాన్ బాబా, పోలమల సత్తిబాబు, తణుకు అశోక్, యరమటి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో సమస్యలన్నీ పరిష్కారం.

- అప్పటి వరకు ఇక్కడ నుండే పుర పాలన.
- ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. వెన్ పవర్.ఏప్రిల్ 1:**టిడ్కో నుండే మున్సిపల్ అధికారులు విధి నిర్వహణ సాగించాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదేశించారు.
టిడ్కో వద్ద ఎమ్మెల్యే వేగుళ్ళ మున్సిపల్, టిడ్కో, మెప్మా, ట్రాన్స్ కో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఎంత మందికి ఇళ్లు అప్పగించారని ప్రశ్నించారు. ఇంకా ఎంత మందికి ఇవ్వాలని అడిగారు. బ్యాంక్ ఇబ్బందులు కారణంగా ఎంత మందికి రుణాలు ఆగిపోయాయని ప్రశ్నించారు. ఏ బ్లాక్ కు సంబంధించిన సమస్యలు ఎవరికి పిర్యాదు చేయాలో సంబంధిత బ్లాక్ వివరం, అధికారి ఫోన్ నెంబర్ అందరికీ కనిపించేలా ఫ్లెక్సీ తయారు చేయించాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఇళ్లు స్వాధీనం చేసుకునే క్రమంలోనే ఇళ్లల్లో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికీ తీసుకువచ్చి పరిష్కారం చేయించుకోవాలని కోరారు. ఇళ్లు స్వాధీనం చేసుకున్న తరువాత ఇక అందులో వచ్చే సమస్యలకు అధికారుల బాధ్యత ఉండదన్నారు. రెండవ ఫేజ్ లో 500 రూపాయలు లబ్ధిదారులకు మరో 15,20 రోజుల్లో ఇళ్లను స్వాధీనం చేస్తామని పేర్కొన్నారు. అపార్ట్మెంట్ ట్యాంక్ లో నీటిని త్రాగునీటి గా వాడాల్సిన అవసరం లేకుండా నేరుగా ప్రతి ఫ్లాట్ కి మంచినీటిని సరఫరా చేసే ఏర్పాట్లు చేస్తామన్నారు.ఇకపై ప్రతి రోజు కమీషనర్ తో సహా మున్సిపల్ కార్యాలయం లోని అన్ని శాఖల విభాగాధిపతులు ఇక్కడ నుండే పాలన సాగించాలన్నారు. సమస్యలన్నీ పరిస్కారమైన తరువాత మాత్రమే అక్కడకు వెళ్లాలన్నారు. దీనికి కమీషనర్ టివి రంగారావు సంబంధిత ఏర్పాట్లు చేస్తామని సమాధానమిచ్చారు. సిద్ధమైన ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు సమాచారం అందించాలని కమీషనర్ కి తెలిపారు. ఒకవేళ ఎవరికైనా ఇక్కడకు రావడం ఇష్టం లేకపోతే వాటిని రద్దు చేసేయమని తెలిపారు. అనంతరం సంబంధిత జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపి తద్వారా అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఆ ఇళ్లను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఎఇ వివేక్, మున్సిపల్ ఏఈ పవన్, ఆంజనేయులు, మెప్మా సీఎంఎం పెండ్యాల సుజాత, మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం సిఐగా విజయ్ శంకర్



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** పెద్దాపురం నూతన సర్కిల్ ఇనస్పెక్టర్ గా పి. విజయ్ శంకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రావులపాలెం, మండపేట, రామచంద్రపురం, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లలో సబ్ ఇనస్పెక్టర్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ నుంచి సాధారణ బదిలీపై పెద్దాపురం వచ్చారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేసిన టి. క్రాంతికుమార్ బదిలీ కావడంతో సామర్లకోట సిఐ ఏ. కృష్ణభగవాన్ ఇన్ ఛార్జి సిఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక విలేఖరులతో సిఐ విజయ్ శంకర్ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, బెట్టింగ్, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం తగిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఐకు పెద్దాపురం ఎస్ఐ వి. మౌనిక, సిబ్బంది, అభినందనలు తెలిపారు. అనంతరం డీఎస్పీ డి. శ్రీహరిరాజును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

# నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య ఏర్పడకుండా చూడాలి-ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 01 :** వేసవిని దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు.నియోజకవర్గంలో వివిధ పనుల ప్రగతిపై మంగళ వారం ఆర్ డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నియోజవర్గంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ కూడా నీటి సమస్య రాకుండా చూడాలని అందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అన్నారు. కూనవరం, గాదరాడ, కణుపూరు గ్రామాల్లో నీటి సమస్యపై సమీక్ష జరుపుతూ సమస్య శాశ్వత పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మంచి నీటి సమస్యను పరిష్కారానికి ప్రతిపాదనలు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ముగ్గళ్ళ వాటర్ ట్యాంక్ కి ఇరవైనాలుగు గంటల విద్యుత్ సరఫరా,ఇనగంటి వారి పేట కరెంటు సమస్యపై విద్యుత్ శాఖ ఏడీఈ (కన్స్ట్రక్షన్)తో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జంబుపట్నం, నరసాపురం, ముక్కినాడపాకలు, మల్లంపూడి, తోకాడ, పాత తుంగపాడు, రామేశంపేట, దివాన్ చెరువు, మిర్తిపాడు, చిన్న కొండేపూడి, సింగవరం నాగరత్నం కాలనీ ,సింగవరం ,బొబ్బిలంక సుబ్బారావుపేటలలో వాటర్ ట్యాంక్ నిర్మాణాలపై సమీక్షిస్తూ వెంటనే ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కోటి కేశవరం బూరుగుపూడి నరసాపురం దోసకాయలపల్లి మునగాల గ్రామాల్లో ట్యాంకులు, పైపులై న్ ల నిర్మాణానికి టెండర్స్ ప్రక్రియ పూర్తయిన వెంటనే త్వరితగతిన నిర్మాణం పూర్తిఅయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. అలాగే డిఎంఎఫ్ నిధులతో మంజూరైన బోర్ వెల్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆలస్యం చేయవద్దని అన్నారు. రఘుదేవపురంలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం, చిన్న కొండేపూడిలో రోడ్డు పనుల వల్ల నిలిచిన పైప్ లైన్ నిర్మాణాలపై అధికారులతో చర్చించారు.నియోజకవర్గంలో లోని గ్రామాలలో 12 కోట్లతో రూపాయలతో 19 పనులను చేపట్టారని అందులో 7.89 కోట్లరూపాయలతో చేపట్టిన పనులు పాక్షికంగా పూర్తి చేశారని మిగిలిన 5.58 కోట్ల తో మిగిలిన పనులు చేపట్టి పూర్తి చేయాల్సి ఉండగా, సాంకేతిక కారణాలతో ఆగిపోయిన విషయం ప్రభుత్వదృష్టికి తీసుకొని వెళ్ళి టెండర్ ప్రక్రియకి అనుమతి తీసుకొస్తామని ఎమ్మెల్యే చెప్పారు.1.28 కోట్ల రూపాయలతో కోటి కేశవరం, బూరుగుపూడి, నరసాపురం, దోసకాయపల్లి మునగాల గ్రామాల్లో జేజిఎం కింద మంజూరైన పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వేగవంతంగా పనులు చేయాలని ఆయన సూచించారు. చక్రద్వార బంధంలో 16.50 లక్షల రూపాయలతో డిఎంఎఫ్ కింద మంజూరైన బోర్వెల్ కు టెండర్స్ పిలిచారని ఆ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో సిఐ పూజలు

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న మరిడమ్మ అమ్మవారిని పెద్దాపురం నూతన సర్కిల్ ఇనస్పెక్టర్ పి. విజయ్ శంకర్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితుల బృందం వారికి ఆశీర్వచనం చేసి ప్రసాదాన్ని అందజేశారు.



## ఇచ్చిన హామీ.

# నెరవేర్చిన కూటమి.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్1:**ఇచ్చినహామీలు నెరవేర్చే కూటమి ప్రభుత్వమని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోనసత్యనారాయణ పేర్కొన్నారు.
పేదలకు ఇచ్చినమాట ప్రకారం గత 11 నెలలుగా 1వ తారీఖునే తెల్లవారుజాము నుండి ఒకేసారి పెంచిన పెన్షన్ ఇంటివద్దకే అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని కోన పేర్కొన్నారు. మంగళవారం 23,24 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అర్హులైన నిరుపేదలకు టిడిపి వార్డు ఇంచార్జ్ లు బొడ్డురామకృష్ణ,కడియాల వెంకట లక్ష్మి, చింతల శ్రీనువాస్ లతో కలిసి పంపిణీచేసారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి సంబంధించి రెండు కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందన్నారు. ఇకపై వారు పింఛను తీసుకోవడానికి ప్రతి నెలా ఊరికి రావాల్సిన అవసరం లేదన్నారు. ఏప్రిల్ 1 నుంచి దివ్యాంగ విద్యార్థుల పింఛన్ డబ్బుల్ని ప్రభుత్వం డీబీటీ విధానం ద్వారా నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తుందన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తారన్నారు. దివ్యాంగుల కోటాలో రూ. 6 వేల నుంచి రూ. 15 వేల వరకు పింఛను పొందుతున్నవారు ఉన్నారన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించి బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మున్సిపల్ కమీషనర్ కె.వి. పద్మావతి, దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి- ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం పెన్ పవర్ ఏప్రిల్ 1 :**సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు తన సొంత నిధులతో ఏసీలు, కూలర్లు తదితర పరికరాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఉండే రోగులు ఎండ ప్రభావం నుండి ఉపశమనం పొందడం కోసం ఏసీలు వంటివి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అలాగే ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు చల్లని నీరు వారు త్రాగడానికి కూలర్లు వంటివి ఉపయోగపడతాయని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే నల్లజర్ల, ద్వారక తిరుమల, దేవరపల్లి మండలాల్లోని ఆసుపత్రులకు సైతం ఈ వేసవి ఉపశమనాన్ని కలిగించే పరికరాలను అందజేశారు. ఇది ఇలా ఉంటే నల్లజర్ల ప్రభుత్వ ఆసుపత్రి అపరిశుభ్రంగా ఉండడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. ప్రతినిత్యం రోగులతో ఉండే ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. గోపాలపురంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు జ్యేష్ఠ శ్రీనివాస్ రావు, హెూత రాజా, కొర్లపాటి అన్నవరం, భూ రెడ్డి వాసు, కొర్లపాటి రాము, కూనపం ప్రసాద్, మద్దిపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక నిర్మించిన గారపాటి కుటుంబీకులు




**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 1:**పుట్టిన మనిషి గిట్టక తప్పదు గిట్టిన మనిషి పుట్టక తప్పదు అని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో చెప్పారు. మనిషి బ్రతికినంత కాలం ఎలా ఉన్నా మరణం తర్వాత అందరూ వెళ్లవలసినది స్మశానానికే. అటువంటి స్మశానాలు ప్రస్తుతం అనేక సమస్యలతో ఉంటున్నాయి. గ్రామ శివారులో ఉండే ఈ స్మశానాలను పట్టించుకునే ప్రభుత్వాలు,పాలకులు లేకపోవడంతో కొన్నిచోట్ల ఇబ్బందికరమైన పరిస్థితి నెలకొంటుంది. అటువంటి పరిస్థితిని గమనించిన సింగరాజుపాలెం గ్రామానికి చెందిన గారపాటి కుటుంబీకులు తమ వంతు సహాయంగా గ్రామ శివారులో ఉన్న స్మశానంలో మరణించిన వారు పార్థివ దేహాలను దహనం చేయడానికి భవనాన్ని నిర్మాణం చేయించారు. గారపాటి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబం తరపున ఆయన సోదరుడు వెంకటేశ్వరరావు దగ్గర ఉంది మరీ ఈ పనులను చేయించడం విశేషం. గతంలో వర్షాలు కురిసినప్పుడు ఎవరైనా మరణిస్తే వారి పార్థివ దేహాలను దహనం చేయడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని గ్రామ సర్పంచ్ గద్దె తిలక్ తెలిపారు. ప్రస్తుతం ఈ భవన నిర్మాణం కారణంగా ఇటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేదని అన్నారు. స్మశానంలో నిర్మించిన ఈ భవనాన్ని పంచాయితీకి అనుసంధానం చేయడం పట్ల సర్పంచ్ తిలక్ గారపాటి కుటుంబీకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఏడాదిలో లక్షా 75 వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలు లక్ష్యం





- దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వినికిడి పరికరాలు అందజేత
- మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన మంత్రి సుభాష్

**కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్ 1 :** మహిళా పారిశ్రామిక వేత్తలే లక్ష్యంగా రాష్ట్రంలో ఏటా లక్ష 75 వేల మంది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మహిళల్లో ఆత్మ గౌరవం,ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కాజులూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రై సైకిళు ,,వినికిడి యంత్రాల పంపిణీ చేశారు.ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యా భివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు.రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 6 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే రామచంద్రపురంలో 2 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఒక్కో కేంద్రంలో 120 మంది 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచుల వారీగా ఉంటుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని, కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి పి వేణుగోపాలరావు, కాజులూరు మండల తహసిల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జె.రాంబాబు,అలింకో ప్రతినిధులు,ఎంపీపీ మాత భారతి, ఏపీఎం కె.సురేష్,ఎంఈవో డేవిడ్, జాన్,సర్పంచ్‌లు భూతపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు, పెద్దిరెడ్డి చంద్రరావు,యాళ్ల కృష్ణారావు,కాజులూరు కార్యదర్శి కె.ఈశ్వరి,ఆర్ ఐ వేగేశ్వరరావు,కూటమి నాయకులు దేగల సతీష్,దడాల నాగార్జున,పెంకే అప్పారావు,గుత్తుల బుల్లిరాజు,రెడ్డి శేషారావు,కోట తాతబ్బాయి,వనుం వీరబ్రహ్మం,కూనపు రెడ్డి శివ,కొల్లి హనుమంతు,అధికారులు,లబ్ధిదారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో శాంతి ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సంఘాలు.









**-ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 1:** ప్రముఖ సువార్తికులు, క్రీస్తు ప్రేమ ప్రబోధకులు, బ్రదర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాప సూచకంగా కిర్లంపూడి ఐక్య క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన శాంతి ర్యాలీలో ప్రతీకారం వద్దు ప్రేమ తత్వమే ముద్దు అంటూ నినాదాలు చేయడమే కాకుండా, క్రైస్తవ ప్రార్థనలు, పాటలతో ర్యాలీ మారు మ్రోగింది. స్థానిక ఏనుగు వీధి సెంటర్ లో మానవహారం నిర్మించి, మోకాళ్ళపై ప్రార్థనలు నిర్వహించారు. ప్రతీకారం వద్దు ప్రేమతత్వమే ముద్దు అంటూ అని ప్రవీణ్ కుటుంబానికి ధైర్యం కోసం, సమాజానికి రక్షణ కోసం శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పలు సంఘాల దైవజనులు మాట్లాడుతూ బ్రదర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటని, ఆయన అనుమానస్పద మృతి పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించి నిజా నిజాలు నిగ్గు తేల్చి సమాజానికి అందించడమే కాకుండా, క్రైస్తవ సమాజానికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడిలోని పలు సంఘాల దైవ జనులు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# ఒక్కసారే పింఛన్ పెంపు నిర్ణయం చారిత్రాత్మకం: రాష్ట్ర మంత్రి నిమ్మల



పాలకొల్లులో లబ్ధిదారులకు మంత్రి పింఛన్ సొమ్ము పంపిణీ

**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ 01:**గత వైసిపి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి పింఛన్ సొమ్ము రూ.1,000 పెంచడానికి ఐదేళ్లు పడితే రాష్ట్ర ప్రజల అండదండలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కసారి పింఛన్ సొమ్ము పెంపు చేసిన నిర్ణయం చారిత్రాత్మకం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో మంగళవారం వృద్ధులు దివ్యాంగులకు ఫించన్ సొమ్ము ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున పెద్ద ఎత్తున ఫించన్ సొమ్ము పెంచి అందిస్తున్నారని మంత్రి అన్నారు. టిడ్కో ఇల్లు మంజూరైన ఇవ్వలేదని ఆమె తెలపగా గత ఐదేళ్లలో జగన్ ఒక్క ఇంటిని ఇవ్వకపోగా అరబస్త సిమెంట్, రూపాయి పని చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇల్లు సుందరవణంగా తయారవుతున్నాయని, త్వరలోనే అందించే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధురాలికి పండ్లు ఇవ్వడంతో పాటు స్వయంగా తినిపించి దీవించమంటూ మంత్రి రామానాయుడు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులకు రూ 3వేలు నుంచి 4వేలుకు, దివ్యాంగులకు 3 వేలు నుంచి 6 వేలుకు, మంచం మీద ఉన్న వారికి 5 వేలు నుంచి 10 వేలు, 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. జగన్కు వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని పనిచేసే ప్రభుత్వానికి , పనిచేయని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నాడు జగన్ రంగుల మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు వితంతువులు దివ్యాంగులపై పెట్టలేదు అన్నారుదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీకి నెలకు 3000 వోట్లు చొప్పున ఐదేళ్లకు ?1,80,000 కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదవాడి ఇంటి గుమ్మం దగ్గరకు వెళ్లి పెన్షన్ సొమ్మును స్వయంగా అందిస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి రామానాయుడు తెలిపారు. చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమం దిశగా మంచి పాలన అందిస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారధి, టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బొంతు తిరుమలరావు, ఊటల నాగేంద్ర,సబ్బితి వెంకట రెడ్డి, కిలారి రామారావు, పోతుల ఉమా శంకర్, చిప్పాడా ఋషి, రాణి, మజ్జి అప్పల నాయుడు, మజ్జి సన్యాసి రావు,ధనని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# డయాల్సిస్ పెషేంట్ కు భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్

కిడ్నీ వ్యాధిగ్రస్తుడు కు 30,000 అందజేత- టిడిపి నాయకులు జిటి



**రాజవొమ్మంగి, పెన్ పవర్ ఏప్రిల్ 1:**డయాల్సిస్ పెషేంట్ కు భరోసాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ నిలుస్తుందని మండల టీడీపీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావ్ అన్నారు. మంగళవారంమారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలోకిడ్నీ వ్యాధితో భాధపడుతు డయాల్సిస్ చేయించుకుంటున్న కోసూరి తమ్మారావుకి కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది అందచేశారు. మూడు నెలల క్రితం పింఛన్ మంజూరు కాగా అనివార్య కారణాలవల్ల తమ్మారావు పింఛన్ తీసుకోకపోవడంతో పింఛన్ నెలకు 10,000 చొప్పున 30000రూపాయలు తమ్మారావు కు సర్పంచ్ తౌంటా ఆదిరాజు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ చేతులమీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, టీడీపీ బూత్ ఇంచార్జి కొచ్చా కాసులమ్మ, కోసూరి లోవవీరవెంకటరెడ్డి, వంచంగి సచివాలయ కార్యదర్శి సుమర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు.





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 1 :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు కాకినాడ జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. ఏడాది పాటు అన్నీ మరచి అవిశ్రాంతంగా చదివిన విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు ముగియడంతో ఉత్సాహంగా పరీక్షా కేంద్రాల నుండి బయటకు వచ్చారు. గత నెల 17 నుండి పరీక్షలు మొదలై మంగళవారంతో ముగిసాయి.ఆయా పరీక్షా కేంద్రాలలో ఉదయ 9.30 ని.ల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించిన సదరు పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 28963 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఇందులో బాలురు 14646 మంది, బాలికలు 14317 మంది వెరసి 28963 మంది142 పరీక్షా కేంద్రములలో పరీక్షలు వ్రాశారు.ఈ పరీక్షలు సక్రమముగా నిర్వహించుటకు గాను 06 ఆకస్మిక తనిఖీ బృందాలు,24 సిట్టింగ్ తనిఖీ బృందాలను నియమించారు.జిల్లాలో ఎటువంటి మాల్ ప్రాక్టీసు, డిబార్ సంఘటనలు చోటుచేసుకోలేదని జిల్లా విద్యా శాఖాధికారి పి.రమేష్ తెలిపారు.ప్రభుత్వం హాల్ టికెట్ చూపిస్తే పరీక్షా కేంద్రములు వైపు వెళ్ళు బస్సులలో ఆర్టీసి విద్యార్థులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించింది.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయని డీఈవో రమేష్ వెల్లడించారు.

# ఫార్మసీ విద్యార్థిని అంజలిని పరామర్శించిన జమ్మలమడక

నిందితున్ని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 1 :** మేనేజర్ లైంగిక వేధింపుల కారణంగా ఫార్మసీ విద్యార్థిని అంజలి ఆత్మహత్యకు పాల్పడడం తనను ఎంతో కలచివేసిందని వైసిపి ఉమ్మడి గోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. రాజమండ్రిలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫార్మసీ విద్యార్థిని అంజలిని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అధికార ప్రతినిధి శ్యామల లతో కలిసి ఉమ్మడి గోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిమ్స్ ఆస్పత్రిలోని మేనేజర్ లైంగిక వేధింపుల కారణంగా ఒక యువతి ఆత్మహత్యకు పాల్పడడం దురదృష్టకరమని నిందితుడిని తక్షణం అరెస్టు చేయాలని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలని అన్నారు. ఈ ప్రభుత్వంలో యువతులకు మహిళలకు రక్షణ కరువైందని వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న బాధితురాలు అంజలి త్వరలో కోరుకోవాలని ఆ భగవంతుడు ఆమెకు ఆయుష్షును అనుగ్రహించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నేరస్తులను నిందితులను కఠినంగా శిక్షించడం ద్వారా మహిళలకు యువతులకు బాలికలకు రక్షణ కల్పించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# యూపీహెచ్సీ ని సందర్శించిన జిల్లా ఇన్చార్జ్ అధికారి జి వీర పాండ్యన్



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 1 :** కాకినాడ పట్టణం ప్రకాశం స్ట్రీట్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఇన్చార్జి అధికారి జీ. వీరపాండ్యన్..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కలిసి పరిశీలించారు. యూపీఎచ్సీలోని రిజిస్టర్లను తనిఖీ చేసి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ వివరాలు, వార్డులు, ఫార్మసీలోని మందుల వివరాలు,మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటా సర్వే వివరాలు ఆరా తీశారు. వేసవి దృష్ట్యా సంభవించే అనారోగ్యాల పట్ల వైద్యాధికారుల ప్రభుత్వ వ్యవహరించాలని జిల్లా ఇన్చార్జి అధికారి వీరపాండ్యన్ వైద్య సిబ్బందికి సూచించారు. అదేవిధంగా క్యాన్సర్, డయాబిట్స్ ఇతర వ్యాధుల సంబంధించి ఇంటింటి చేస్తున్న ఎన్సీడీ–3.0 సర్వేను సక్రమంగా నిర్వహించి, అవసరతను బట్టి ఆసుపత్రులకు రిఫరల్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జె. నరసింహ నాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా.ఆర్. రమేష్, డా ప్రభాకర్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటివదకే ఎన్టీఆర్ భరోసా పింఛన్.



**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 01. పెన్ పవర్ :** మండలంలో గల లోముతా బాలేసు పంచాయతీ. గాంగ్ర గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీకార్యక్రమం. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు మరియు అగ్రికల్చర్అసిస్టెంట్:ఎం.పావని.సమక్షంలో మంగళవారం నాడు పింఛన్ పంపిణీ చేయటం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్త మండంగి శంకర్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఏదైతే హామీ ఇచ్చిందో అదేవిధంగా ఈ ఎన్టీఆర్ భరోసా పింఛన్ 3000 రూపాయలు నుండి నేరుగా ఒకేసారి 1000/– రూపాయలు పెంచి 4000/– రూపాయలను.ఒకటో తారీకు వచ్చేసరికి మీ ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారని. అలాగే గత ప్రభుత్వం ఉన్నప్పుడు 3000/– రూపాయలు ఇస్తామని చెప్పి మాట తప్పారని. కానీ కూటమి ప్రభుత్వ మాత్రం మాట తప్పకుండా ఇస్తున్నారని ఆయన హితవు పలికారు . ఇదివరకు లాగా రోజంతా పింఛన్ కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదని. ఒకటో తారీకు వచ్చిందంటే నేరుగా మీ ఇంటి వద్దకే సచివాలయం సిబ్బంది వచ్చి పింఛన్ ఇస్తున్నారని ఆయన అన్నారు.అలాగే బూత్ ఇన్చార్జ్ మండంగి.పురుషోత్తం మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం ప్రజల్ని అన్ని విధాలుగా ఆదుకొని ముందు చూపుతో ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని ఆయన అన్నారు అలాగే మన నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి. మన గిరిజన ప్రాంతాల్ని అన్ని రకాలుగా అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని. అలాగే నియోజకవర్గంలో ఉన్న ఏ సమస్య అయినా ఆమె దృష్టికి వెళ్ళగానే స్వయంగా ఆమె పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఆమె పట్టు విడవ కుండ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి. గ్రామస్తులు అలాగే తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం హీరో

-పుట్టిన ఊరి ప్రజలతో రోషన్

-హారతి ఇచ్చి స్వాగతం







**కూనవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1.** కోర్టు సినిమా హీరో రోషన్ తను పుట్టి పెరిగిన కూనవరం గ్రామ ప్రజలతో ప్రేమ,అభిమానాలు పంచుకున్నారు.మన ఊరి కుర్రోడు సినిమా హీరో అయ్యాడని సంతోషాన్ని వ్యక్తపరిచారు.గ్రామ ప్రజలు పూలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.మండలంలోని ప్రజలకు రోషన్ అంటే హీరో, కానీ వాళ్ల తాత జీప్ డ్రైవర్ మస్తాన్ మనుమడు అనగానే మన మస్తాన్ మనమడా అంటు ప్రేమను, ఆప్యాయతను చూపారు. హీరో రోషన్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి 7 సినిమాలలో నటించి,కోర్టు సినిమాతో హీరో అయ్యి రాష్ట్ర ప్రజల అభిమానం పొందడం సంతోషంగా ఉందని అన్నారు.తన స్నేహితులు మారపాక శ్రీను ఆధ్వర్యంలో కటౌట్లు కట్టి తన స్నేహాన్ని చాటుకున్నాడు.

# జిల్లాలో 16.12 శాతం వృద్ధి సాధించే దిశగా చర్యలు






● జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** జిల్లాలో 16.12 శాతం వృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ ఏడాది 16.12 శాతంగా వృద్ధిని అంచనా వేస్తూ ప్రణాళికను రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన జిల్లా ప్రగతిపై మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతేడాది తలసరి ఆదాయం రూ.1,67,543లు కాగా, ఈ ఏడాది రూ.1,94,048లుగా అంచనా వేస్తూ 16.12 వృద్ధిరేటు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 49.27 శాతం ప్రాథమిక రంగం (వ్యవసాయ,అనుబంధ రంగాలు), 9.09 శాతం పారిశ్రామిక, 41.64 శాతం సేవా రంగాల నుంచి వృద్ధి ఉండబోతుందని అన్నారు. జిల్లా ఎక్కువగా వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడినందున దానిపై ఎక్కువగా దృష్టి సారించి వృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మత్స్య, ఉద్యానవన పంటల సాగు జిల్లాలో ప్రధానమైన రంగాలని, ఉద్యానవనంలో 470 కోట్లు అదనపు వేల్యూ ఎడిషన్, ఏరియా ఎక్స్ పేన్షన్, సూక్ష్మ నీటిపారుదల వంటి పనులను ప్రణాళికబద్ధంగా చేపట్టబోతున్నామని, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లైవ్ స్టాక్ ద్వారా ఎక్కువగా జీవనోపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసామని, అందులో భాగంగా డ్వాక్రా స్త్రీనిధి, ఐటీడిఏ నిధుల నుంచి గొర్రెలు, పశువులు, కోళ్లు పెంపకం వంటి కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు చెప్పారు. తద్వారా ప్రణాళికబద్ధంగా జిల్లాను ప్రగతి వైపు ముందుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. ఇందుకు అవసరమైన ఆదేశాలు, మార్గదర్శకాలను ఎంపీడిఓలు, సంబంధిత అధికారులకు జారీచేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+టా%)లో భాగంగా గత మూడేళ్లలో ఉపాధి కల్పన కింద 128.91 లక్షల పనిదినాలు సృష్టించబడ్డాయన్నారు. ఈ ఏడాది 133.91 లక్షల పనిదినాలతో అధిగమించి, గతేడాది కంటే 5 లక్షల పనిదినాలు అధికంగా చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి జాబ్ కార్డ్ కలిగిన కుటుంబానికి సగటుగా 72 రోజులు ఉపాధి లభించిందని అన్నారు. గతేడాది రూ.240లుగా ఉండే దినసరి వేతనం, ఈ ఏడాది రూ.250లను వేతనదారులు పొందడం జరిగిందని తెలిపారు. గతేడాది 100 రోజుల పని దినాలుగా 48,445 కుటుంబాలు చేయగా, ఈ ఏడాది 49,416 కంటే ఎక్కువ కుటుంబాలకు పనిదినాలు కల్పించడం జరిగిందని అన్నారు. అలాగే గతేడాది 1.76 లక్షల కుటుంబాలు పథకాన్ని ఉపయోగించుకోగా, ఈ ఏడాది 1.79 లక్షల కంటే ఎక్కువ కుటుంబాలు పథకాన్ని ఉపయోగించుకున్నారని వివరించారు. గతేడాదితో పోలిస్తే 3,000 కుటుంబాలు ఎక్కువగా వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. వేతన చెల్లింపుల్లో గతేడాది రూ.300 కోట్లు కాగా, ఈ ఏడాది రూ.322.54 కోట్లు వేతనాలుగా చెల్లించడం జరిగిందని, గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.24 కోట్లు పెరిగినట్లు చెప్పారు. గతేడాది రూ.67 కోట్లు మెటీరియల్ వినియోగం ఖర్చు కాగా, ఈ ఆర్థిక సం.లో రూ.201.58 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అత్యధిక ఖర్చని, ఇందులో సీసీ, బీటి రోడ్లు, కాలువలు, ప్రహరీగోడలు, గోకులాలు వంటివి ఉన్నాయని, ఈ నిధుల్లో 50 శాతం వరకు రహదారుల కొరకు వెచ్చించినట్లు కలెక్టర్ వివరించారు. ఖర్చు చేసిన నిధుల్లో 156 కి.మీ సీసీ రోడ్లు మంజూరుచేశామని, 672 పనులకు గాను 471 సీసీ రోడ్లను పూర్తిచేశామని అన్నారు. 163 బీటీ రోడ్లకు గాను 89 బీటి రోడ్లను పూర్తిచేశామని, మొత్తంగా 310 కి.మీ బీటీ రోడ్లను మంజూరుచేశామని తెలిపారు. ప్రహరీ గోడలు 331 కు గాను రూ.22 కోట్ల 42 లక్షలతో 198 పనులను పూర్తిచేయడం జరిగిందని అన్నారు. 742 గోకులాలను జిల్లావ్యాప్తంగా పూర్తిచేసామని, 40 వేల వరకు ప్లాంటేషన్లను పంపిణీ చేసామన్నారు. జిల్లా అవసరాలకు అనుగుణంగా ఈ ఏడాది మరింత మెరుగైన ఉపాధిహామీ పనులు, మెటీరియల్ పనులను చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందుకు జిల్లా మంత్రివర్యులు, ప్రజా ప్రతినిధులు, స్టేక్ హోల్డర్ల సహకారంతో రహదారి సౌకర్యం లేని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు తొలి ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు జిల్లాలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో కూడా చెత్త నుంచి సంపద కేంద్రాలను పనులను పూర్తిచేస్తామని, చాలా చోట్ల బరియల్ గ్రౌండ్లు బాగాలేవని, వాటిపై కూడా దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని అన్నారు. నిమ్మగడ్డిని ఉద్యానవన పంటల్లోకి తీసుకొని, దాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో కొబ్బరి తోటల పెంపకం చేసి బ్లాక్ ప్లాంటేషన్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో 280 ప్రధాన ట్యాంకులు ఉన్నాయని, వాటిని పునరుద్ధరణ చేయడం, స్లూయిస్ మరమ్మతులు చేపట్టడం ద్వారా ట్యాంకులను అభివృద్ధి చేయడంతో పాటు ఆక్రమణల తొలగింపుపై ప్రధాన దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. బొబ్బిలి వీణకు పనస చెట్లు చాలా తోడ్పడనున్నందున, పనస సాగును సాగుచేసేందుకు 120 ఎకరాలను గుర్తించడం జరిగిందని అన్నారు. జిల్లాలో మత్స్య పరిశ్రమపై 17,800 మంది మత్స్యకారులు ఆధారపడి ఉన్నారని, వారికి ఇంకా ఉపాధి మెరుగుపడేందుకు వీలుగా ఉపాధిహామీ కింద 450 చేపల ట్యాంకులను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. 240 కి.మీ. ప్రధాన కాలువల డీసిల్టేషన్ చేయనున్నామని, 117 కి. మీ. మేర కాలువల వద్ద మొక్కల పెంపకం చేపట్టనున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1న జిల్లావ్యాప్తంగా 911 పశువుల త్రాగునీటి తొట్టెలను ప్రారంభించడం జరిగిందని, వీటన్నింటిని ఈ మాసాంతానికి పూర్తి చేయనున్నామని అన్నారు. జిల్లాలో 12,000 ఫారం పాండ్స్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశామని, అవసరమైతే 20వేల వరకు ఫారం పాండ్స్ నిర్మించుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎస్సీ సర్వీస్ కనెక్షన్లు 23,457 ఉన్నాయని, ఎస్టీ సర్వీస్ కనెక్షన్లు 50,302 ఉన్నాయని తెలిపారు. ఈ గృహాల్లో 200 యూనిట్లు కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉంటే ఉచితంగా ప్రభుత్వం విద్యుత్తును ఇస్తుందని, దీనికి ప్రత్యామ్నాయంగా పీఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా ఎలక్ట్రికల్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేసినట్లు చెప్పారు. అందులో భాగంగా ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుచేసి ఉచితంగా కరెంటును ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన 176 ఎకరాల భూమిని ఏపీఈపీడిసిఎల్ కు అందజేసి శతశాతం పూర్తిచేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

87వ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 1:** జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ పెందుర్తి శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి కి సాల్వతో సత్కరించి మరియు పూల బొకేతో దంపతులి ద్దరిని సత్కరించి గురుమూర్తి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకులు మాట్లాడుతూ గురు మూర్తి రెడ్డి భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరిన్ని పదవులు అధిరోహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రగడ వేణు బాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, సాగి సీతారామరాజు, ముద్దపు మురళీమోహ న్, బొండా గోవిందరాజులు, వడ్లపూడి ఈశ్వర రావు, కే పారుపల్లి, ప్రగడ శంకర్రావు, మల్ల సూ రిబాబు, మార్పు గోవిందా, ప్రగడ రాము, హరీ ష్, సూరప్పారావు, సన్యాసిరావు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు



# రైతుల 9 ఏళ్ల ఎదురు చూపులకు తెరపడిందని





- 6 నుంచి 9 నెలల్లో లే అవుట్ వేసి రైతులకు కేటాయిస్తాం అని ప్రకటన
- ఎంవీపీ, మిథిలాపురి కాలనీలను ధీటుగా జీఎస్ అగ్రహారం లే అవుట్
- 9 ఏళ్ల సమస్యకు పరిష్కారం గంటా శ్రీనివాసరా వు

**బిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 1.** :ఎం.వి.పి. కాలనీ, మధురవాడ మిథిలాపురి లే అవుట్ లకు ధీటుగా మండలంలోని రామవరం పంచాయతీ గంగసాని అగ్రహారం లే అవుట్ ను అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఫల సాయాన్ని సైతం వదులుకుని 245 ఎకరాల భూములిచ్చిన రైతుల 9 ఏళ్ల ఎదురు చూపులకు తెర పడిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో రైతులు, వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హైవే నుంచి లే అవుట్ కు 80 అడుగుల రోడ్డును నిర్మించాలని అధికారులకు సూచించారు.
ఎన్నో ఏళ్ల క్రితం భూములు ఇచ్చి దాని ద్వారా రావాల్సిన లబ్ధి కోసం ఓపికగా ఎదురుచూస్తున్న రైతులకు మరింత లాభం కలిగేలా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్ మంత్రి పి. నారాయణ తనకు చెప్పారన్నారు. గూగుల్, టీసీఎస్ వంటి అనేక అత్యున్నత సంస్థలు విశాఖకు రానున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో నివేదన స్థలాలకు డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. భవిష్యత్ లో ల్యాండ్ పూలింగ్ చేసినప్పుడు ప్రజలకు నమ్మకం కలిగించేలా రైతులకు త్వరితగతిన స్థలాలను అందించాలని సూచించారు. గత ప్రభుత్వ హయంలో సమ స్యను గాలికి వదిలేసిన నేపథ్యంలో తక్షణమే సర్టిఫికెట్లు జారీ చేసి రైతులకు న్యాయం చేయా లన్నారు.యుద్ధ ప్రాతిపదికన లే అవుట్ అభి వృద్ధి పనులు మొదలు పెట్టాలని కోరారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడు తూ 2016 లో గృహ నిర్మాణం కోసం తీసుకున్న 245 ఎకరాల్లో 85 ఎకరాలను ప్రాథమికంగా 6 నుంచి 9 నెలల్లో లే అవుట్ వేసి రైతులకు కేటాయిస్తామని ప్రకటించారు. ఒకట్రెండు నెలల్లో ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తామని తెలిపారు. 25 ఎకరాల ఉన్న డి.ఫారం భూము లకు 450 గజాల చొప్పున కేటాయించాలని ప్రభుత్వానికి లేఖ రాశామని, సర్వే సవరణలు కూడా సరి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల తరపున రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కె. శ్రీకాంత్ వర్మ, అగరపు దేముడు బాబు మాట్లాడారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చీఫ్ అర్బ న్ ప్లానర్ కీర్తి,అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అర్హులకు ఎన్టీఆర్ భరోసా

- తెల్లారింది లేవండోయ్ పింఛనందుకోవండోయ్..



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 01:**కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు12 వ వార్డు, లీలా సుందరయ్య నగర్ లో పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు. సచివాలయ సిబ్బందితో
అర్హులైన వృద్ధులకు, వితంతువులకు,దివ్యాంగులకు బుధవారం తెల్లవారు నుండే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేశారు. పెన్షన్ పొందినటువంటి ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం వాణిజ్య విభాగం కార్యదర్శి రేపాక బసవదేవుళ్ళు,పందిరి నర్సింగు,రావి శ్రీనివాసరావు, లోలుగు రామనాయుడు దంతం రాజు సచివాలయ సిబ్బంది కిషోర్,యాసిన్,పద్మ . పాల్గొన్నారు.

## మేయర్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం

- ఏప్రిల్ 19న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం .
- జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణ మూర్తి .



**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఏప్రిల్ 1** :మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్నినిర్ణయించుటకు గానూ 2025 ఏప్రిల్ 19 వ తేదీన ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల కౌన్సిల్ సమావేశ మంది రంలో కౌన్సిల్ సమావే శం ఏర్పాటు చేయడమై నదని జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జ్ కమిష నర్ ఎం ఎన్. హరేంధి ర ప్రసాద్ తెలిపారని జీవీ ఎంసీ అదనపు కమి షనర్ డి.వి. రమణమూర్తి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## 20 లీటర్ల సారా తో పట్టు పడిన మహిళ...

కేసు నమోదు చేసిన పోలీసులు...



**కురుపాం ,పెన్ పవర్, ఏప్రిల్ -1:**మండల కేంద్రంలో ఎస్సై పి. నారాయణరావు ఆయన సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం జరిపిన దాడుల్లో 20 లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు కురుపాం నుండి చినమేరంగి వెళ్లే బిటి రహదారి వద్ద మహిళ సారా అమ్ముతున్నట్లు గా తెలుసుకొని పట్టుకున్నామని ఆమె పేరు తోటపల్లి శాంతి కురుపాం గ్రామానికి చెందిన వ్యక్తి నీ సారాను స్వాధీనం చేసుకొని ఆమే పై కేసు నమోదు చేశామన్నారు, ఎవరైనా నాటు సారా అమ్మినా తరలించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## తైవాన్ లో స్కేటింగ్ పోటీలలో చైత్రదీపిక పతకాల పంట



-అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 01) :**తైవాన్‌లో ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగిన తైవాన్ ఆర్టిస్టిక్ రోలరు స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్లో నర్సీపట్నంకు చెందిన పెదిరెడ్ల చైత్రదీపిక పతకాల పంట పండించింది. భారత జట్టు తరపున పలు విభాగాల్లో ప్రాతినిధ్యం వహించి విశేష ప్రతిభను కనబరిచింది. పెయిర్ (చైత్రదీపిక - కైవల్య) విభాగంలో బంగారు పతకం, ఇన్‌లైన్ విభాగంలో కాంస్య పతకం, కపుల్ డాన్స్ (చైత్రదీపిక - కైవల్య) విభాగంలో రజత పతకం సాధించి, భారతదేశం తరపున పోటీ ఇచ్చిన ఆరు దేశాలకు దీటుగా నిలిచి మూడు పతకాలు సాధించింది. ఈ సందర్భంగా చైత్రదీపిక నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును, తన కుటుంబసభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. తైవాన్‌లో తన స్కేటింగ్ విజయాలను వివరించింది. అయ్యన్నపాత్రుడు, చైత్రదీపికను అభినందించి భవిష్యత్తులో మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. నర్సీపట్నం చెందిన చైత్రదీపిక తైవాన్‌లో రోలర్ స్కేటింగ్‌లో పతకాలు సాధించడం ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణం అని చాలా సంతోషంగా ఉందనిఅయ్యన్న అన్నారు. దేశానికే కాకుండా నర్సీపట్నం కూడా గుర్తింపుని తెచ్చిందని కొనియాడారు.
నర్సీపట్నంలో స్కేటింగ్ రింగ్ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రంలో అన్ని క్రీడలకు సంబంధించిన క్రీడాకారులు ఉన్నారని స్పీకర్ పేర్కొన్నారు. స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. వ్యాపారవేత్తలు సి.ఎస్.ఆర్ గ్రాంట్ ద్వారా క్రీడాకారుల ఆట స్థలాలను అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారులకు ఒక శాతం కేటాయించి ప్రోత్సహించాలని కోరారు. చైత్రదీపిక తన అసాధారణ ప్రతిభతో దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు కీర్తి తెచ్చింది. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడా అభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. టీమ్ ఇండియా రోలర్ స్కేటింగ్ కోచ్ పి. సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు.

## దివ్యాంగులకు సీనియర్ సిటిజన్స్ కు ఉపకరణాల పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్01**:జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 19న చింతపల్లి,జీకే వీధి కొయ్యూరు మండలాలకు సంబంధించి దివ్యాంగులకు సీనియర్ సిటిజనులకు చింతపల్లిలో ఉపకరణాల పంపిణీ చేస్తారని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మీడియాకు తెలిపారు. కావున దీనికి సంబంధించిన వారందరికీ గుర్తించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అన్నారు.గ్రామ వార్డు సచివాలయాలకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఏప్రిల్ నెలలో మొదటి వారము,రెండవ వారము కూడా మూడు నుంచి 5వ తారీఖు వరకు 8 నుంచి 11 వ తారీకు వరకు వారానికి నాలుగు రోజులు చొప్పున 0-6సంవత్సరాల లోపు పిల్లలకు ఎవరికైతే ఆధార్ కార్డులు లేవో వారందరినీ ఆధార్ కేంద్రాలకు తరలించి ఆధార్ వచ్చేలా చేయాలని ఎంపీడీవో తెలిపారు.ఆధార్ కేంద్రాలు లకవరపేట, దారకొండ, సీలేరు, సంకాడ రింతాడ-2 ఉన్నాయని ఇక్కడకు 0-6 సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్వాడీ టీచర్లు మహిళా పోలీసులు బాధ్యత తీసుకొని తరలించి ఆధార్ కార్డులు చేయించాలని తెలిపారు. పివిటిజి లకు ఎవరికైనా ఆధార్ కార్డులు లేకపోతే ఆధార్ కార్డులు చేయించాలని జనన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.కావున ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎంఎల్ఏ: పల్లా



**గాజువాక : పెన్ పవర్ , ఏప్రిల్ 01**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని గాజువాక చిన్న గంట్యాడలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హాజరై పెన్షన్లు అందజేశారు. రాష్ట్రంలోనే ప్రప్రదంగా పెన్షన్లు అందజేసిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుదే అని , కూటమి ప్రభుత్వము అర్హులైన ప్రతి ఒక్క పెన్షనర్లకి పెన్షన్లు అందజేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వము చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని పల్లా కోరారు.. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయకుమార్, నియోజకవర్గ ఇన్చార్జి ప్రసాదుల శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 72 వార్డ్ లో పెన్షన్లు పంపిణీ



**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 01 :**
జి వి యం సి 72వ వార్డులో ఎన్టీఆర్ పెన్షన్ పథకం ద్వారా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతులమీదుగా 108వ బూతులో పెన్షన పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ , మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది , తెలుగు పార్టీ నాయకులు ప్రసాదు శ్రీనివాస్, పుచ్చ విజయకుమార్, ఎస్ నారాయణ ప్రసాద్, డి విజయ సాయి, ఎస్ మాధవరావు, గౌరీ శంకర్, సురేష్ బాబు, శ్రీనివాస్, ఆంజనేయులు, మంగ లబ్ధిదారులు పాల్గొన్నారు .

## టిడిపి లో భారీగా చేరుతున్న కార్మికులు



**గాజువాక : పెన్ పవర్ ,ఏప్రిల్ 01**
బి హెచ్ ఈ ఏల్ గుర్తింపు యూనియన్ యునైటెడ్ ఫ్రంట్ జనరల్ సెక్రెటరీ సుధాకర్ సాహు ఆధ్వర్యంలో. వై.ఎస్. ఆర్. సి పి పార్టీ నుంచి వారణాసి గోవింద్ బి. హెచ్ .ఈ .ఎల్ టిడిపి అనుబంధ సంస్థ ట్రేడ్ యూనియన్ టి యన్ టి యు సి లోకి పల్లా సమక్షంలో చేరారు . గాజువాక నియోజకవర్గం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుర్తింపు యూనియన్ నాయకులు, టి ఎన్ టి యు సి కార్యకర్తలు పాల్గొన్నారు

## పశువుల తొట్టెలు నిర్మాణం పనులను ప్రారంభించిన ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 01:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ రంపుల టెంట్ల వీధి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో పశువుల దాహార్తిని తీర్చేందుకు పశువుల తొట్టె నిర్మాణం పనులను స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ ఆధ్వర్యంలో ఎంపీపీ బోయిన కుమారి కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు.పశువుల దాహార్తిని తీర్చేందుకు సుమారు 33000 రూపాయల అంచనా వ్యయంతో తొట్టెలను నిర్మిస్తున్నట్లు ఏపీవో చల్లంగి రాంప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేవుడు, ఏపీవో చల్లంగి రాంప్రసాద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి, జనసేన పార్టీ నాయకులు వీరోజీ త్రిమూర్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పంద్ర నూకరాజు, వైసీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు లంబసింగి రమేష్, వార్డు సభ్యులు దొరబాబు, సీతమ్మ, మంగమ్మ,బాలరాజు. నాయకులు సిరిబాల రామారావు వీరోజి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అగంతకుల చేతిలో సిల్వర్ మరియు జాప్ర మొక్కలు అగ్నికి ఆహుతి

- నష్టపోయిన యువరైతు చెదల శశికాంత్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఏప్రిల్1:** ప్రకృతి పరిరక్షణ కొరకు మొక్కలు నాటాలి, చెట్లను పెంచాలి అని ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ ఉంది. అలాగే గిరిజన ప్రాంతంలో రైతులు అధిక శాతం మంది ఉద్యానవన పంటలు, కాఫీ మిరియాల తోటల పెంపకానికై ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రభుత్వం కూడా అటువంటి రైతులను ప్రోత్సహిస్తుంది. కానీ ఎండాకాలం వచ్చిందంటే కాఫీ తోటలు, సిల్వర్ తోటలు ఉన్న రైతుల కంటిమీద కునుకు లేకుండా పోతుంది. కొన్నిసార్లు ఎంత జాగ్రత్తగా అగ్గిలైన్లు చేసుకున్న కొంతమంది అగంతకుల కారణంగా తోటలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. మండలంలో వంచుల పంచాయితీ చామగడ్డ గ్రామానికి చెందిన యువరైతు చెదల శశికాంత్ ఆరు సంవత్సరాల క్రితం ఎంతో కష్టపడి మూడు ఎకరాల తన భూమిలో సిల్వర్ మరియు జాప్రా మొక్కలను నాటారు. చెట్లు ఎదగటంతో కాఫీ మొక్కలను నాటారు. అయితే మంగళవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు మంట పెట్టటంతో తోట మొత్తం కాలిపోయింది.తోట ఎదుగుదలకు వచ్చింది అని ఆశపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా అగ్నికి ఆహుతి అవటంతో రైతు కన్నీటి పర్యంతమయ్యారు. పంట నష్టపోయిన రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఆ నియామకాల మాట ఏమిటి...?

- విలేఖరి కొడుక్కి, కార్యాలయ ఉద్యోగి బంధువుకి, రాజకీయ పలుకుబడి ఉన్నవారికి నియామకాలా...?
- వేసవి రోగాలకు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలిలి
- డయేరియా, జలుబు, దగ్గు జ్వరాలు వేధిస్తున్నాయి
- గ్రామాల్లో ఫీల్డ్ స్టాప్ అందుబాటులో ఉండేలా చూడండి..
- జిల్లా వైద్యాధికారిని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, ఏప్రిల్ -01:** వైద్య ఆరోగ్య శాఖలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నియామకాల మాటేమిటని భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, జిల్లా నాయకులు కోలా కిరణ్ తదితరులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావును కలిసి పలు ఆరోపణలు ఎదుర్కొన్న వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నియామకాలు రద్దు చేశారా...? లేక పోస్టింగ్స్ ఇచ్చారా...? అనే దానిపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వాలిటీ కన్సల్టెంట్, పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ ఉద్యోగాలు, నేషనల్ హెల్త్ మిషన్ లో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో మెడికల్ అధికారి, జిల్లా ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, డాట్ ప్లస్ సూపర్ వైజర్, జిల్లా పిపిఎమ్ కో ఆర్డినేటర్, అకౌంటెంట్ తదితర ఉద్యోగ నియామకాల విషయంలో పలు ఆరోపణలు ఉన్నాయన్నారు. అందులో ఓ పత్రిక విలేకరు కుమారుడికి, కార్యాలయంలో పనిచేసే అధికారి బంధువుకి, రాజకీయ పలుకుబడి ఉన్న వారికి ఉద్యోగాలు ఇచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్షణమే వాటిని రద్దు చేయాలని కోరారు. అతి చిన్న ఉద్యోగానికి వందలాది దరఖాస్తులు వచ్చే నిరుద్యోగులు ఉన్న జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చే నోటిఫికేషన్లుకు రెండు మూడు దరఖాస్తులు రావడం హాస్యాస్పదమన్నారు. అనుకున్న వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు నిబంధనలు ప్రక్కన పెట్టడం సరికాదన్నారు. తక్షణమే ఆయా పోస్టులను రద్దు చేయాలని కోరారు. ఆయా ఉద్యోగాల నియామకంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అవినీతి ఆరోపణలు మూటగట్టుకుందన్నారు. అలాగే వేసవి ఎండలు అధికం కావడంతో వేసవి రోగాలు డయేరియా, జలుబు, దగ్గు, జ్వరాలు తదితరవి ప్రజలను వేధిస్తున్నాయన్నారు. గ్రామాల్లో ఫీల్డ్ స్టాప్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి, అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ వేతనదారులకు ఎండల్లో ఆరోగ్య రక్షణ పై అవగాహన కల్పించాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకు సంబంధిత శాఖల సమన్వయ, సహాయ సహకారాలతో ప్రజలకు న్యాయం చేయాలన్నారు. మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అధికంగా ప్రజలు ఆర్ఎంపీలను ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులెడుతున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉంటే వారు వెళ్లే పరిస్థితి ఉండదన్నారు. తక్షణమే తగు చర్యలు చేపట్టాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తాను వచ్చాక ఒక్క నియామకం కూడా చేపట్టలేదు అన్నారు. తాను రాకముందు నియామకాలు జరిగాయన్నారు. అందులో కొన్నింటిని నిలిపివేసినట్లు తెలిపారు. కొన్ని ఉద్యోగాలలో నియామకమైన వారు అప్పటికే జీతాలు తీసుకోవడం కూడా జరిగిందన్నారు. ఆరోపణలు వచ్చిన నియామకాలు నిలిపివేయడం జరిగిందన్నారు.

# సాగుభూమిని సారవంతం చేస్తాయి



- ఫారం పాండ్స్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా పిలుపు..






**కురుపాం/ కొమరాడ, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేస్తున్న పారంపాండ్స్ ను జిల్లాలో విరివిగా చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కొమరాడ మండలం విక్రంపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ కింద చేపడుతున్న పలు పనులను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, డ్వామా పీడితో కలిసి ఆయన పరిశీలించారు. విక్రంపురంలో పశువుల నీటితొట్టెల నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని కలెక్టరుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం విక్రంపురం పంచాయతీ తమ్మన్నదొరవలస గ్రామంలో నిర్మించిన మినీ గోకులాలను పరిశీలించి, లబ్దిదారులతో ముచ్చటించారు. అలాగే నందాపురం గ్రామంలో నిర్మితమవుతున్న ఫారం పాండ్స్ ను తనిఖీ చేసిన ఆయన లబ్దిదారులకు యన్.టి.ఆర్. భరోసా పించన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సాగుభూమిని సారవంతం చేయడం లోనూ, ప్రతి ఏటా రైతులు బహుళ పంటల వైపు మళ్లేలా చేయడంలో ఫారం పాండ్స్ ఎంతగానో సహాయ పడతాయని పేర్కొన్నారు. వ్యవసాయ సాగులో నీటి కొరతను తీర్చి, పంటల దిగుబడిని పెంచడం, తద్వారా రైతుల ఆదాయాన్ని పెంపుదల చేయడం దీని లక్ష్యమని వివరించారు. ఈ పాండ్స్ వలన వర్షపు నీటిని సేకరించి నిల్వ చేసుకోవచ్చని. నిల్వ చేసిన నీటిని వ్యవసాయానికి, పశువులకు అందించు కోవచ్చని గుర్తుచేశారు. అలాగే చేపల పెంపకం లాంటి వాటిని కూడా చేపట్టేందుకు ఈ ఫారం పాండ్లను వినియోగించుకోవచ్చని రైతులకు స్పష్టం చేసారు. ఇన్ని లాబాలు కలిగి రైతులకు మేలు చేసే ఫారం పాండ్లను విరివిగా చేపట్టేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు. ఎంత మంది రైతులు వచ్చినా వారందరూ ఉపయోగించుకునేలా పారం పాండ్స్ ను జిల్లా కలెక్టర్ మంజూరుచేస్తారని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ రైతుల లబ్ది కొరకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఫారం పాండ్స్ ను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రైతులు ఎంత మంది కోరితే అన్ని మంజూరు చేస్తామని తెలిపారు. ఈ పాండ్స్ వినియోగంతో రైతులు అధిక దిగుబడి, రాబడి సాధించాలన్నదే తన తపన అని అన్నారు. తొలుత విక్రంపురంలో పశువుల నీటి తొట్టెల నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేసిన కలెక్టర్, జిల్లాలో 411 నీటి తొట్టెలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఉపాధి హామీలో నిర్మించిన గోకులాలు, ఫారంపాండ్స్ ను కలెక్టర్ పరిశీలించి, వాటి వలన కలిగే ప్రయోజనాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పదక సంచాలకులు కె.రామచంద్రరావు, పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో భారీ చేరికలు



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 1.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అరకు నియోజకవర్గం. హుకుంపేట మండలం రాప పంచాయతీ. కూతంగి. తాడి పుట్టు. గ్రామంలో జనసేన పార్టీ మండల సంయుక్త కార్యదర్శి జన్ని లింగన్న. ఆధ్వర్యంలో ఈరోజు జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్. ఆశయ సాధన కోసం గ్రామంలోని సుమారు ముప్పై మందికి పైగా అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి,మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.

కార్యక్రంలో ముఖ్య అతిధిగా అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి, హుకుంపేట మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్ పాల్గొన్నారు. చిరంజీవి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క జనసైనికుడు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచాలని. అతి త్వరలో మేనిపెస్టో లోని ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలు



గమనించాలని అయన అన్నారు. కోటేశ్వరరావు పడాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, అబద్రత తప్ప అభివృద్ధి అనేదే లేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు తీర్చడమే కాకుండ అభివృద్ధి, సంక్షేమం రెండు సమావుజ్జిగా ముందుకు నడుపుతుందని అన్నారు.

కార్యక్రమంలో మండల నాయకులు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శోభ రాంబాబు దొర, బూడిద నాగరాజు, కార్యదర్సులు శరభ ప్రసాద్, దుంబేరి చిరంజీవి, జన్ని సతీష్,పాంగి నరసింగరావు, మజ్జి రామకృష్ణ, బాకూరు కామేశ్వరరాజు, జనసైనికులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ హనుమాన్ శోభాయాత్ర బైకు ర్యాలీ హనుమాన్ బైక్ ర్యాలీ గోడ పత్రికను ఆవిష్కరించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు: పల్లా



**గాజువాక : పెన్ పవర్ , ఏప్రిల్ 01** టిడిపి కార్యాలయంలో గాజువాక శాసనసభ్యుడు , టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి బిజేపి జిల్లా అధ్యక్షుడు పరశు రామరాజు , హనుమాన్ శోభాయాత్ర కన్వీనర్ శివాజీ , నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు ఆహ్వాన పత్రం అందజేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రెల్ 12వ తేదీన గాజువాక కణితి రోడ్డు వంటిల్లు కూడలి నుండి 1000 బైకులు 100 కార్లలో శ్రీ హనుమాన్ శోభాయాత్ర బైకు ర్యాలీ ప్రారంభం అవుతుంది అన్నారు. ఎన్ఏడి , మద్దిలపాలెం పోలమాంబ గుడి మీదుగా బీచ్ రోడ్డు పార్క్ హొటల్ వరకు ర్యాలీ కొనసాగుతుందని అన్నారు. అక్కడ నుండి జిల్లా నలుమూలల నుండి వచ్చిన 10 వేల మంది హైందవులు అందరూ కలసి తప్పెటగుల్లు,కోలాటాలు,మేలతాలాలతో నడుచుకుంటూ కాళీమాత గుడి వరకు చేరుకుని మహా హారతితో కార్యక్రమం ముగుస్తుందని .పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు శంకరరావు,నాగేశ్వరరావు ,ముసలయ్య ,రంగనాయకులు ,టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్పౌస్ కోటా పెన్షన్లు పంపిణీ.



**సంతబొమ్మాలి, పెన్ పవర్, ఏప్రిల్ 1.** మండలం లోని మేఘవరం సచివాలయం వద్ద స్పౌస్ కోటా పెన్షన్లు మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు,మేఘవరం మాజీ సర్పంచులు పరపటి రాజశేఖర్, వంక సోమేష్ ఆధ్వర్యంలో మంజూరైన నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. అధికారులు మాట్లాడుతూ, భర్తలు పెన్షన్లు పొందుతూ మరణిస్తే మరుసటి నెల నుంచే భార్యలకు పెన్షన్ పంపిణీ చేయడం ఓ మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫర్ అసిస్టెంట్ మధు, సచివాలయ సిబ్బంది మరియు కూటమి కార్యకర్తలు సిరిగిడి కొండలరావు, సూరాడ రాయుడు, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని పెన్షన్లు పంపిణీ గంటా



**బిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** జీవీఎంసీ 5 వ వార్డు శివశక్తి నగర్ 70, 71 సచి వాలయాల పరిధిలో పెన్షన్ దారులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పెన్షన్లు అందించారు. పెన్షన్ తీసుకున్న వృద్ధుల యోగ క్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నా రు. ఏ ఆసరా లేని వృద్ధులకు ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని అధి కారులకు సూచించారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ మొల్లి హేమలత, మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు

ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖత్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శుక్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

**పెన్ పవర్ డెస్క్:**నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు.

ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనేతలు, నారా లోకేశ్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- 2 పేజి తరువాయి

ఆశ్రమం రూపురేఖలు మారిపోతాయని, ఆశ్రమ విశిష్టత దెబ్బతింటుందని తుషార్ గాంధీ ఆరోపించారు. అయితే, కోర్టు ఆయన వాదనలను తోసిపుచ్చింది. తుషార్ గాంధీ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం... పిటిషనర్ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ప్రాజెక్టును నిలిపివేయడానికి తగిన కారణాలు లేవని అభిప్రాయపడింది. "ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి సహేతుకత కనిపించడం లేదు" అని పేర్కొంది.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల సబర్మతి ఆశ్రమాన్ని రూ.1200 కోట్లతో అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను గుజరాత్ హైకోర్టు గతంలో సమర్థించింది. దీనిని వ్యతిరేకిస్తూ తుషార్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

"మీరు మీ భావోద్వేగాలను ఈ అంశంతో ముడిపెట్టకూడదు. మనం ముందుకు సాగుతున్నాము, దేశం కూడా అభివృద్ధి చెందుతోంది. ఇలాంటి విషయాలను వేరే కోణంలో చూడాలి" అని కోర్టు తుషార్ గాంధీకి సూచించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తాము ఈ నిర్ణయానికి వచ్చామని, ఇందులో అభ్యంతరం చెప్పడానికి ఏమీ లేదని కోర్టు స్పష్టం చేసింది.

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...

- 2 పేజి తరువాయి

కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయని మంత్రి నాదెండ్ల వివరించారు. క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లతో ఈ కొత్త తరహా రేషన్ కార్డులు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని అన్నారు.

**నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్**

దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు.

**జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం**

జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని అన్నారు. మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు.

**ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ బియ్యం ఎగుమతులు**

ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసిందని మంత్రి నాదెండ్ల తెలిపారు. తెలంగాణ ఎగుమతులకు కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ కుమార్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇంతకు ముందు అగ్నిమాపక విభాగంలో డీజీగా పనిచేసిన సమయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారంటూ కూటమి ప్రభుత్వంలో కేసు నమోదు అయింది. ఈ కేసులో సంజయ్ కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ పీకే మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈరోజు విచారించింది. వాదనల సందర్భంగా సంజయ్ బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కు కౌంటర్ దాఖలు చేయాలని సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను నెలాఖరుకు వాయిదా వేసింది.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫైర్ డీజీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై కూటమి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆ తర్వాత నివేదికను ఏసీబీకి పంపించింది. ప్రాథమిక సాక్షాధారాలతో సంజయ్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది.

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం

**పెన్ పవర్ డెస్క్:**ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ తదితర భాషలను బోధిస్తున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వం మధ్య కొన్ని రోజులుగా తీవ్ర వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని పాఠశాలల్లో దేశంలోని ఇతర ప్రాంతీయ భాషలను బోధిస్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల భాషలను బోధిస్తే కొత్త ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పిస్తూ, స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాషా సూత్రంపై వివాదం రాజేస్తున్నారని ఆరోపించారు. ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు.యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఉత్తరప్రదేశ్‌లో తమిళంలో పాఠాలు చెప్పడానికి ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయగలదా? అని ప్రశ్నించారు. అలాగే, తమిళ భాషను నేర్చుకోవడానికి ఎంతమంది విద్యార్థులు నమోదు చేసుకున్నారో కూడా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# గుజరాత్ లో విషాదం... బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 18 మంది మృతి

- 2 పేజి తరువాయి

పూర్తిగా ధ్వంసమైంది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పేలుడు జరిగిన సమయంలో కర్మాగారంలో 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

"దీసాలోని బాణసంచా కర్మాగారంలో జరిగిన ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, బాణసంచా నిల్వ చేసిన గిడ్డంగిలో బాయిలర్ పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ఘటనపై పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

- 2 పేజి తరువాయి

ఓ భూ వివాదంలో పోలీసులు వంశీపై కేసు నమోదు చేయడం తెలిసిందే. తన భూమిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారంటూ శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసులో వంశీని ఇప్పటికే పోలీసులు ఒక రోజు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు.

వల్లభనేని వంశీ అటు గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు, టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ అనే కంప్యూటర్ ఆపరేటర్ ను కిడ్నాప్ చేసిన బెదిరించిన కేసులోనూ నిందితుడిగా ఉన్నారు.

## ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ టార్చర్ కేసు... సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- 2 పేజి తరువాయి

రక్షణ రద్దు అవుతుందని హెచ్చరించింది. తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ... డాక్టర్ ప్రభావతి విచారణకు ఎలా సహకరించడం లేదో సాక్షాలతో సహా కోర్టు ముందు ఉంచారు. ఈ క్రమంలో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ కె.విశ్వనాథమ్ ల ధర్మాసనం పద్మావతికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పద్మావతి పిటిషన్ ను దాఖలు చేశారు. అయితే ఆమె విన్నపాన్ని హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో, ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఆమెకు సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ... విచారణకు హాజరుకావాలని సూచించింది. అయితే ఆమె విచారణకు హాజరుకావడం లేదని... ఆమెకు గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణను తొలగించాలని ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు విచారణకు తప్పకుండా హాజరుకావాలని ఆదేశించింది. విచారణకు హాజరుకాకపోతే మధ్యంతర రక్షణను తొలగిస్తామని హెచ్చరించింది.

# అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు... డాక్టర్ల తీరుపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ అసంతృప్తి

- 2 పేజి తరువాయి

మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోగులను వైద్యులు మానవతా దృష్టితో చూడాలని అన్నారు. అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు రాస్తున్నారని విమర్శించారు. సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా అలాగే ఉన్నారని... ఎక్కువ టెస్టులు రాస్తేనే వైద్యులు బాగా చేశారనే అపోహలో ఉంటున్నారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య మంత్రి చెప్పారు. రోగులను వైద్యులు

చిరునవ్వుతో పలకరించాలని అన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణస్వీకారం ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

# నిడదవోలులో జనసేన వర్సెస్ వైసీపీ... తీవ్ర ఉత్కంఠ!

**పెన్ పవర్ డెస్క్:**ఇప్పటికే పలు మున్సిపాలిటీలు వైసీపీ చేజారాయి. తాజాగా నిడదవోలు మున్సిపాలిటీ ఛైర్మన్ అంశం పొలిటికల్ హీట్ పెంచుతోంది. నిడదవోలు మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి జనసేన, వైసీపీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి.

2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నిడదవోలులోని మొత్తం 28 వార్డులకు గాను 27 చోట్ల వైసీపీ గెలుపొందింది. ఒక చోట టీడీపీ గెలిచింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సహా ఏడుగురు కౌన్సిలర్లు జనసేనలో చేరారు. తాగాజా మరో ఇద్దరు కౌన్సిలర్లు కూడా జనసేనతో కలిశారు.

దీంతో, టీడీపీతో కలిసి జనసేన బలం 12కు పెరిగింది. వైసీపీ బలం 16కు తగ్గింది. జనసేనకు 12 మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, నిడదవోలు ఎమ్మెల్యే, ఏపీ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ పదవికి జనసేన, వైసీపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

## చంద్రబాబు, నితీశ్ కుమార్‌కు రాజాసింగ్ విజ్ఞప్తి

- 2 పేజి తరువాయి

వక్ఫ్ బోర్డుకు భూములు ఇవ్వాలనే నిర్ణయాన్ని కేంద్రం తెచ్చిన బిల్లు ద్వారా ఆపవచ్చని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

**ముఖ్యమంత్రికి రాజాసింగ్ లేఖ**

శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. ఈ నెల 6వ తేదీన ఆకాశ్‌పురి హనుమాన్ దేవాలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు ఈ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.

2010 నుంచి తన ఆధ్వర్యంలో శోభాయాత్ర జరుగుతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పదిహేనేళ్లలో ఏ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని గుర్తు చేశారు. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది రామభక్తులు భక్తితో పాల్గొంటుంటారని, క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. ఈ శోభా యాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు.

# పోలీసు విచారణకు కాకాణి డుమ్మా...

- 2 పేజి తరువాయి

రెండుసార్లు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారంనాడు నెల్లూరు డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలంటూ ఆదివారం ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. నిన్న విచారణకు హాజరు కాకపోవడంతో మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈరోజు విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన రెండు సార్లు కాకాణి పోలీసులకు కనిపించకపోవడం గమనార్హం. మరోవైపు ఈరోజు విచారణకు కూడా కాకాణి డుమ్మా కొట్టారు. అయితే, విచారణాధికారులకు సమాచారం పంపించారు. రేపు నెల్లూరులో కుటుంబ శుభకార్యం ఉందని... ఆ కార్యక్రమంలో పాల్గొంటానని కాకాణి తెలిపారు. ఎల్లుండి (గురువారం) నుంచి తాను అందుబాటులో ఉంటానని పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో, కాకాణికి మరోసారి నోటీసులు అందించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం... సీఎం ఆదేశాలతో విచారణ షురూ

**పెన్ పవర్ డెస్క్:**ఉచిత పాస్‌ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తమను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని, అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఆరోపించిన విషయం తెలిసిందే. ఇలాగైతే తాము హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది కూడా.

సన్‌రైజర్స్ ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు ఈ వివాదంలో నిజనిజాలు రాబట్టేందుకు ఈరోజు ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది.

హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు, మైదానం సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. టికెట్ల విక్రయం, పాస్‌ల జారీ తదితర విషయాలను అధికారులు వారిని అడిగి తెలుసుకుంటున్నారు. కాగా, గతంలోనూ హెచ్‌సీఏలో అక్రమాలు జరుగుతున్నాయంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉప్పల్ స్టేడియంలో తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే.

# సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా.. స్టోయినిస్, టిమ్ డేవిడ్‌లకు షాక్!






**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఆస్ట్రేలియా 2025-26 మెన్స్ కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించింది. మంగళవారం (ఏప్రిల్ 1) 23 మంది ఆటగాళ్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఇటీవలే భారత్ పై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చోటు దక్కించుకున్న యువ ఆటగాడు సామ్ కాన్స్టాస్, ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ తొలిసారి కాంట్రాక్ట్‌ను పొందారు. ఇటీవల అనుమానిత బౌలింగ్ యాక్షన్ ఆరోపణలు ఎదుర్కొన్న లెఫ్టార్మ్ స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమాన్ కూడా శ్రీలంక గడ్డపై టెస్ట్ సిరీస్ విజయంలో అద్భుత ప్రదర్శన కారణంగా ఈ కాంట్రాక్ట్‌లో స్థానం సంపాదించాడు.

ఆస్ట్రేలియా తరపున సుదీర్ఘంగా ఆడుతున్న ఆల్ రౌండర్లు సీన్ అబాట్, ఆరోన్ హార్డీ.. యువ ఆఫ్ స్పిన్నర్ టాడ్ మర్ఫీ పేర్లు లేకపోవడం గమనార్హం. వీరితో పాటు బెన్ ద్వార్షుయిస్, స్పెన్సర్ జాన్సన్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, తన్వీర్ సంఘ కూడా కాంట్రాక్ట్ జాబితాలో చోటు దక్కించుకోలేదు. వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన వెటరన్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్, టీ20 జట్టులో రెగ్యులర్ ప్లేయర్ టిమ్ డేవిడ్ కాంట్రాక్ట్ పొందలేదు. కాంట్రాక్ట్ లేని ఆటగాళ్లు రాబోయే 12 నెలల్లో అంతర్జాతీయ స్థాయిలో ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే జాబితాలో చోటు పొందవచ్చు.

**ఆస్ట్రేలియా క్రికెటర్ల సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా:**

పాట్ కమ్మిన్స్,స్టీవెన్ స్మిత్,జోష్ హాజిల్‌వుడ్,మిచెల్ స్టార్క్,ట్రావిస్ హెడ్,గ్లెన్ మాక్స్వెల్,ఉస్మాన్ ఖవాజా,జోష్ ఇంగ్లిస్,మార్నస్ లాబుస్చాగ్నే,నాథన్ లియాన్,మిచెల్ మార్ష్,ఝే రిచర్డ్సన్,లాన్స్ మోరిస్,మాట్ షార్ట్,బ్యూ వెబ్‌స్టర్,స్కాట్ బోలాండ్,జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ,నాథన్ ఎల్లిస్,కామెరాన్ గ్రీన్,సామ్ కాన్స్టాస్,మాథ్యూ కుహ్నెమాన్,ఆడమ్ జంపా

# మెగా ఆక్షన్ కోల్‌కతా విన్నింగ్ కాంబినేషన్‌ను చెడగొట్టింది: కేకేఆర్ పవర్ హిట్టర్






**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతుంది. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒకటి గెలిచి రెండు మ్యాచ్ లో ఓడిపోయింది. ఓడిన రెండు మ్యాచ్ లు కూడా భారీ పరాజయాలే కావడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తుంది. ముఖ్యంగా సోమవారం (మార్చి 31) ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఘోరమైన ఓటమిని మూట గట్టుకుంది. 116 పరుగులకే కుప్పకూలింది. జట్టులో చివరి వరకు హిట్టర్లు ఉన్నప్పటికీ ఒక్కరు కూడా బాధ్యతగా ఆడలేదు. ప్రతి ఒక్కరూ చెత్త షాట్ ఆడుతూ వికెట్లను సమర్పించుకున్నారు. కోల్‌కతా ప్రదర్శనపై ఆ జట్టు ఆల్ రౌండర్ రమణ్‌దీప్ సింగ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. " జట్టు ఇన్నింగ్స్ ను ఆరంభించాలని ఉంది. జట్టు నన్ను ఏ స్థానంలో బ్యాటింగ్ చేయమన్నా దానికి సిద్ధం. మెగా వేలం ఖచ్చితంగా నిరాశపరిచేది. మీకు కాంబినేషన్ సెట్ అయ్యాక ప్రతి మూడు సంవత్సరాలకు మీరు జట్టును మార్చాలి. ఈ సందర్భాల్లో జట్టు త్వరగా విన్నింగ్ కాంబినేషన్ సెట్ చేయడం కష్టంతో కూడుకున్నది. ప్రస్తుతం మేము మా విన్నింగ్ కాంబినేషన్ సెట్ చేసుకొని విజయాన్ని సాధించే పనిలో ఉన్నాము. అని రమణ్ దీప్ మ్యాచ్ తర్వాత అన్నాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ కు ముందు రమణ్ దీప్ సింగ్ ను రూ. 4 కోట్ల రూపాయలకు ఆ జట్టు రిటైన్ చేసుకుంది. లోయర్ ఆర్డర్ లో ఇన్నింగ్స్ ఫినిష్ చేసే బాధ్యతను తీసుకున్నాడు. రెండు మ్యాచ్ ల్లో ఈ కేకేఆర్ ఆల్ రౌండర్ 28 పరుగులు చేశాడు. బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్ లో 8 వ స్థానంలో.. ముంబై తో సోమవారం (మార్చి 31) జరిగిన మ్యాచ్ లో 9 వ స్థానంలో బ్యాటింగ్ కు వచ్చాడు. ఈ మ్యాచ్ లో 12 బంతుల్లోనే 22 పరుగులు చేసి చివరి వికెట్ రూపంలో వెనుదిరిగాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే అరంగేట్రం పేసర్ అశ్వనీ కుమార్ (4/24) అద్భుత బౌలింగ్‌తో విజృంభించడంతో ఐపీఎల్18లో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు బోణీ చేసింది. వాంఖడే స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను చిత్తుగా ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ ని 16.2 ఓవర్లలో కేవలం 116 పరుగులకే అయింది. లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్ 12.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసి గెలిచింది.

# బిగ్ బాష్ లీగులో కోహ్లీ.. విరాట్ ఫ్యాన్స్‌కు ఊహించని షాకిచ్చిన సిడ్నీ సిక్సర్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ విషయం వైరల్ అవుతోంది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా దేశవాళీ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్ ఆడబోతున్నాడని. బిగ్ బాష్ లీగ్? ప్రముఖ ఫ్రాంఛైజ్ అయిన సిడ్ని సిక్సర్ ఈ విషయాన్ని స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. "వెల్ కమ్ టూ కింగ్ కోహ్లీ..! విరాట్ వచ్చే రెండు సీజన్లు సిడ్ని సిక్సర్ తరుఫున ఆడబోతున్నాడు" అని ట్వీట్ చేసింది.

ఈ ఒక్క పోస్ట్ విరాట్ అభిమానులను గందరగోళానికి గురి చేసింది. ఎందుకంటే.. బీసీసీఐ నిబంధనల ప్రకారం భారత ఆటగాళ్లు రిటైర్ అయ్యే వరకు బీబీఎల్ వంటి విదేశీ లీగ్‌లలో ఆడటానికి అనుమతి లేదు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20 ఫార్మాట్?కు గుడ్ బై చెప్పి.. వన్డే, టెస్టులు ఆడుతున్నాడు. అలాంటప్పుడు కోహ్లీ బిగ్ బాష్ లీగులో ఎలా ఆడతాడు..? కోహ్లీ వన్డే, టెస్టులకు కూడా వీడ్కోలు పలకబోతున్నాడా..? అని సిడ్నీ సిక్సర్స్ ట్వీట్?తో అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి. అసలు ఇదేంటని ఏం అర్థం కాకా కోహ్లీ ఫ్యాన్స్ బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఈ క్రమంలో చావు కబురు చల్లగా చెప్పినట్లు.. సిడ్ని సిక్సర్స్ మరో ట్వీట్ చేసింది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ బిగ్ బాష్ లీగ్ ఆడట్లేదని.. అభిమానులను ఏప్రిల్ ఫూల్ చేయడానికే అలా పోస్ట్ చేశామని చెప్పింది. ఇది చూసిన విరాట్ ఫ్యాన్స్ మొదట సిడ్నీ సిక్సర్?పై కోపం వ్యక్తం చేసినా.. చివరకు మాత్రం ఇది మాములు ఏప్రిల్ ఫూల్ కాదంటూ ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఐపీఎల్ ఆడుతూ బిజీగా ఉన్నాడు. తొలి మ్యాచ్?లో డిఫెండింగ్ చాంపియన్ కోల్?కతా నైట్ రైడర్స్?పై హాఫ్ సెంచరీ చేసిన కోహ్లీ.. చెన్నై సూపర్ కింగ్స్?పై 31 పరుగులు చేసి ఆకట్టుకుంటున్నాడు. ఐపీఎల్ తర్వాత జూన్ 20 నుంచి ఇంగ్లాండ్?తో 5 మ్యాచ్?ల టెస్ట్ సిరీస్?లో తలపడాల్సి ఉంది. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ.. వన్డేల్లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అయితే టెస్టుల్లో మాత్రం కొంత ఫామ్ లేమి సమస్యతో తడబడుతున్నాడు.

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..!



షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది. జాక్ సినిమా హిట్ పడితే అమ్మడి కెరీర్ కు కాస్త బూస్టింగ్ వస్తుంది. ఐతే సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో హంగామా చేస్తుంది వైష్ణవి చైతన్య. సో అందుకే ఆమె ఫోటో షూట్స్ కి స్పెషల్ క్రేజ్ ఏర్పడుతుంది. అంతేకాదు తన టీం కూడా వైష్ణవిని సోషల్ మీడియాలో బాగా బూస్ట్ చేస్తుంది. తప్పకుండా వైష్ణవికి ఇదంతా కలిసి వచ్చేలా ఉందని చెప్పొచ్చు. జాక్ సినిమా రిజల్ట్ ఏదైనా సరే వైష్ణవి తన ఫోటో షూట్స్ తో ప్రత్యేకమైన క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. అందుకే ఆమె ఇలా ఫోటోస్ షేర్ చేయగానే అలా వైరల్ అవుతున్నాయి. తెలుగు అమ్మాయికి ఇక్కడ మంచి అవకాశాలు వస్తే మరికొంతమంది సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉంటుంది. అందుకే వారిలో కాన్ఫిడెన్స్ నింపేందుకు వైష్ణవి తన కెరీర్ బిల్డ్ చేసుకుంటుంది.





ముక్తి మోహన్ లుక్ మిమ్మల్ని ఫ్యాషన్‌తో ప్రేమలో పడేలా చేస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com